1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

గురువారం | సెప్టెంబర్ 19 , 2024 | www.navatelangana.com

యానాల లింగారెడ్డి సేవలు మరువలేనివి



నవ తెలంగాణ- నకిరేకల్

తెలంగాణ ఉద్యమంలో యానాల లింగారెడ్డి చేసిన సేవలు మరువలేని వని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం స్థానిక లక్ష్మీ సుజాత ఫంక్షన్ హాల్ లో యానాల లింగారెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, డిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, ట్రెశ్మ రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు బొమ్మకంటి కొమరయ్య, గాజుల సుకన్య తదితరులు ఉన్నారు.

చింతపల్లి తహసీల్దార్‌గా రమాకాంత్ శర్మ

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి తహసీల్దార్‌గా కె.రమాకాంత్ శర్మ బుధవారం బాధ్యతలను స్వీకరించారు.. భువనగిరి యాదాద్రి జిల్లా సివిల్ సప్లై డీటీ గా పని చేసిన రమాకాంత్ శర్మ ప్రమోషన్‌లో భాగంగా చింతపల్లి తహసీల్దార్‌గావచ్చారు. తహసీల్దార్‌ను అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఆర్ఐ సునీత, శివ, జూనియర్ అసిస్టెంట్లు, యాదగిరి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

అమరుల ఆశయాలు చిరస్మరణీయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ- కేతపల్లి

అమరుల ఆశయాలు చిరస్మరణీయమని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల నాయకులు కేతేపల్లి మాజీ సర్పంచ్ ఏళ్ల అశోక్ రెడ్డి తల్లి ఏళ్ల సుమత్తమ్మ (85) మృతి చెందారు. ఆమె భౌతిక కాయాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమతమ్మ తన కుమారుడు అశోక్ రెడ్డి కమ్యూనిస్టు నాయకునిగా గ్రామ సర్పంచిగా ఎంపీటీసీగా ప్రజలకు చేసినే సేవా కార్యక్రమాల్లో ఆయనకు వెన్నుదన్నుగా ఉండి సహకారం అందించారని కొనియాడారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ,సీనియర్ నాయకులు నంద్యాల నరసింహారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, సీనియర్ నాయకులు బోళ్ళ నరసింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దుమరయ్య ,మండల మాజీ కార్యదర్శి లక పాక రాజు, రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, గుండా గాని శ్రీను, వంగూరి వెంకన్న ,పెరిక మల్లయ్య ,కర్ర సందీప్, గాదె సత్తిరెడ్డి పాల్గొన్నారు.

జిల్లాను బంగారు కొండగా మారుస్తాం...

- ఏడాదిలోగా మిర్యాలగూడను అభివృద్ధి చేసి చూపిస్తాం
- రూ.10కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం
- మరో పది, పదిహేనేండ్లు కాంగ్రెస్‌దే అధికారం
- ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల శంకుస్థాపనలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లాను బంగారుకొండగామారుస్తామని, ఏడాదిలోగా మిర్యాలగూడను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామని రోడ్డుభవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటొరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వై జంక్షన్ వద్ద ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డిలతో కలిసి రూ.180కోట్లతో నిర్మిస్తున్న నాలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రూ.150కోట్లతో వై జంక్షన్, నందిపాడు, చింతపల్లి బైపాస్, ఈదులగూడ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నామని, దీనికి గాను అదనంగారూ.30కోట్లతో భూసేకరణ చేస్తున్నామని తెలిపారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి అన్యాయం జరగకుండా చూస్తామన్నారు. నిర్మాణ పనులను ఏడాదిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడలో అమృత్ పథకం కింద రూ.319 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ



20ఎంఎల్‌డీ వాటర్ ఫిల్టర్ బెడ్స్, ఎస్‌టీపీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలో పది మాసాల్లోనే రూ.550కోట్లతో రోడ్డు పనులు చేపడుతున్నామని తెలిపారు. మాడ్గులపల్లినుంచి వాడపల్లి వరకు సర్వీస్‌రోడ్ల నిర్మాణాన్ని పదిహేను రోజుల్లో ప్రారంభించాలని సూచించారు. 43 కి.మీ ఉన్న ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని త్వరలో పూర్తి చేస్తామని దీని ద్వారా కీలక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందున్నారు. దేవరకొండ, నాగార్జునసాగర్, నల్లగొండ నియోజకవర్గాలు సస్యశ్యామలమవుతాయన్నారు. వచ్చే మార్చి చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ నిర్మాణ పనులను పూర్తి చేసి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్నామని, రాబోయే పది, పదిహేనేండ్లపాటు కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందన్నారు. మిర్యాలగూడలో రూ.10కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధిఅవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 60వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని, నిరుద్యోగులందరికి ఉపాది అవకాశాలు కల్పించేవిధంగా ముఖ్యమంత్రి స్కిల్‌డెవలప్‌మెంట్ - యంగ్ ఇండియా యూనివర్సిటీనిఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిసింప్లిసిటీగా ఉంటారని ఎప్పుడు ఎవరైనా కలవచ్చని, ఆ స్వేచ్ఛ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉంటుందన్నారు.మిర్యాలగూడలో గతంలో ఉన్న ఎమ్మెల్యే తనపై పోటీ చేసి గెలవాలని అసెంబ్లీలో సవాల్ విసిరాడని, కాని బీఎల్ఆర్‌ఇంట్లో కూర్చొన్నా గెలిపించారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చిత్తుచిత్తుగా ఓడించారని తెలిపారు.

30 టన్నుల బియ్యం అందజేత

ఖమ్మం మహబూబాబాద్ వరద బాధితులకు సహాయార్థం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అందించిన 30 టన్నుల బియ్యాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కు అందించారు. అదే విదంగా 8 లక్షల చెక్కును ఎం ఆర్ ఓ కు ఇచ్చారు. స్థానిక క్లియో స్పోర్ట్స్ లో గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇంజనీరింగ్ చీఫ్ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఈసత్యనారాయణ, నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

- తూకంలోని మోసాలను అరికట్టాలి
- పత్తికి రూ.12,500, వారికి రూ. 28 50 ఇవ్వాలి
- కాంటావేసిన వెంటనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేయాలి
- రైతు సంఘం రాష్ట్ర నాయకుల డిమాండ్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

పత్తి, వరి పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలువెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా ప్రత్తి మార్కెట్లకు తీసుకు వస్తున్నారని, ప్రభుత్వం మాత్రం సీ.సీ.ఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన గ్రామాల్లో ఉన్న మధ్య దళారీలు, బ్రోకర్స్ వచ్చి పత్తి కింటాలుకు రూ. 5000 రూపాయలు నుండి6000 రూపాయల వరకు ధరను తగ్గిస్తూ, తూకంలో అదనంగా తూకం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పెట్టుబడులు పెరిగినందువల్ల విత్తనాలు, ఎరువు పురుగుమందులు రేట్లు పెరిగాయని, పత్తి క్వింటాలుకు రూ.12500,వరి ధాన్యముకు క్వింటాలుకు రూ.2850 ఇవ్వాలని, అదనంగా రూ.1000 బోనస్ ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనిడిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలలోమౌలిక వసతులు కల్పించాలని, ట్రాన్స్ పోర్ట్, గోనెసంచులు కొరత లేకుండాని వారించాలని అన్నారు. వరి, పత్తి కాంటావేసిన వెంటనేరైతుల ఖాతాలో డబ్బు జమ చేయాలని వారు కోరారు. కొనుగోలు కేంద్రాల పై జిల్లా అధికారులు వెంటనే తనిఖీలు చేసి రైతులను ఆదుకోవాలనివారు కోరారు. ఈ కార్యక్రమంలోరైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నాగిరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు అయిత రాజు నరసింహ, సాగర్ల మల్లేష్, చాపల మారయ్య, కుంభం కృష్ణారెడ్డి, వి. నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలపై ఏఐసీసీ నిర్ణయం తరువాత మాట్లాడుతా..

- డిపాజిట్ రాకపోయినా కేటీఆర్‌కు బుద్ధిరాలేదు
- అక్టోబర్‌లో కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- విలేకరులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశ వ్యాప్తంగా ఒకే ఎన్నికల విధానాన్నితీసుకొచ్చేందుకు జమిలి ఎన్నికలపై తెరపైకితీసుకొచ్చారు. దీనిపై కేంద్ర క్యాబినెట్ నిర్ణయంతీసుకోవడం పట్ల ఏఐసీసీ నిర్ణయం తరువాత మాట్లాడుతామని రాష్ట్ర రోడ్డు, భవనాల, రవాణా శాఖ, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి స్తానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ రఘువీర్‌రెడ్డి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డిలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు.జమిలి ఎన్నికలపై కేంద్ర క్యాబినేట్ తీర్మానం చేసిన విషయం టీవీల్లో చూశానని దీనిపై ఏఐసీసీఅగ్రనాయకత్వం చర్చించాక ఏం నిర్ణయం తీసుకుంటారో దానిపై మేము మాట్లాడుతామని చెప్పారు. సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం పట్లకేటీఆర్ అక్కసు వెలగక్కుతున్నారని, తాముఅధికారంలోకి వస్తే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని గాంధీభవన్‌కు తరలిస్తామని చెప్పడం సరైంది కాదన్నారు. కేటీఆర్ బచ్చా గాడని... పదేండ్లు అధికారంలో ఉన్న పార్టీఈ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోవాల్సిన పరిస్థితికిదిగజారిందని ఆరోపించారు. సెప్టెంబర్ 17నతెలంగాణాకు స్వాతంత్ర్యం వచ్చిందని అధికారంలోకి వచ్చి పది మాసాలు కాకుండానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. 85లక్షల మందిమహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని,



రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, అక్టోబర్‌లోకొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని తెలిపారు. కేకోట్ల మంది కోసం తెలంగాణ ఇస్తే పది కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయని ఆరోపించారు. ఈసమావేశంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పీసీసీ కార్యదర్శి కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, నూకలవేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, బసవయ్య గౌడ్, స్కైలబ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ డెలివరీ త్వరగా దిగుమతి చేసుకోవాలి

- టార్గెట్ ను ఈనెల 30లోపు పూర్తి చేయాలి
- డీఎస్ఓ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

కష్టమెల్లింగ్ రైస్ డెలివరీని త్వరగా దిగుమతి చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం ఎస్ డబ్ల్యూ సి, రామ్ లక్ష్మణ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ 2023 24 సంవత్సరానికి సీఎంఆర్ డెలివరీలో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు. సెప్టెంబర్ 30 లోపు ఖరీఫ్ 2023 24 సంబంధించి రైస్ మిల్లలకు కేటాయించిన టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. లేని పక్షంలో కమిషనర్ ఆదేశాల ప్రకారం 125 శాతం మిగిలిన సిఎంఆర్ డెలివరీ చేయవలసి ఉంటుందని రైస్ మిల్లర్లను హెచ్చరించారు.

మూడు రోజుల్లో నాలుగో పంపు ద్వారా సాగునీటి విడుదల

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి ఎస్ ఎల్ బి సి హై లెవెల్ కెనాల్ కు సంబంధించిన నాలుగవ పంపు మరమ్మతులు పూర్తయ్యాయని, 3 రోజుల్లో ఈ పంపు ద్వారా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేస్తామని ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ వి.అజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ప్రాజెక్టు కాలువల్లో నీరు సమృద్ధిగా వస్తుందని,అందువల్ల రైతులెవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఆయన వెల్లడించారు. ముందుగా ప్రాజెక్టు కింది ఆయకట్టుదారులకు సాగునీటిని విడుదల చేస్తామని, తర్వాత చేరువులన్నింటిని నింపుతామని ఆయన స్పష్టం చేశారు.

తెలివైన సమాజాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యాయులదే

- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



నవతెలంగాణ- హాలియా

తెలివైన సమాజాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యాయుల దేనని, జాతి నిర్మాణంలో వారిదే కీలక పాత్రని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హాలియా లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో 200 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని ఇందులో భాగంగానే విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. గత పదేళ్లుగా ప్రమోషన్లకు నోచని ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రమోషన్లు ఇవ్వడంతో పాటు బదిలీలకు అవకాశం ఇచ్చిన విషయం ఉపాధ్యాయులు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్శంకర్ నాయక్ నియోజకవర్గ ప్రత్యేక అధికారిరాజ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ లు ఎడవల్లి నుపమ నరేందర్ రెడ్డి, అన్నపూర్ణపిల్లి చంద్రకళఅంజనేయులు ,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటిలింగారెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి .భాస్కర్ నాయక్ కాకునూరినారాయణ గౌడ్,పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణరెడ్డి ,యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ,చింతలచంద్రారెడ్డి గౌని రాజా రమేష్ యాదవ్ ఎంఈఓ బాలు నాయక్ వెంపటి శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ -కేతపల్లి

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. బుధశారం మండలం కొర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అమలు కాని హామీలతో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపు పూర్తి చేస్తామని చెప్పి ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయకపోగా ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్నారని చెప్పారు. రైతుబంధు, రైతు భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటికి అమలు చేయలేకపోయారన్నారు. రైతుల రుణమాఫీ ఈ నెలాఖరులోగా పూర్తి చేయలేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కుప్పల ప్రదీప్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత, పార్టీ మండల అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి , నాయకులు బొప్పని సురేష్ పాల్గొన్నారు.

ఓటర్ జాబితాలో అభ్యంతరాలుంటే దరఖాస్తు చేసుకోవాలి

- 7482 వార్డుల్లో10,53,846 ఓటర్లు
- 21 వరకు అభ్యంతరాల స్వీకరణ, 28న తుది జాబితా ప్రకటన
- అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర



నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 13న ప్రచురించిన ముసాయిదా ఓటర్ జాబితాలలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబందిత మండల పరిషత్తు అభివృద్ధి అధికారి, లేదా సంబందిత పంచాయతీ కార్యాలయంలో ఈనెల 21వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర తెలిపారు. బుధవారం తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. త్వరలో జరగబోవు గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2024 కు సంబందించిన ఓటరు జాబితా తయారీ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. గురువారం అన్ని మండలాలలో సంబందిత మండల పరిషత్తు అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయబడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత ముసాయిద ఓటర్ జాబితాల ప్రకారం నల్లగొండ జిల్లాలోని 868 గ్రామ పంచాయతీల యందు 7482 వార్డులలో మొత్తం 10,53,846 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈనెల 21 వరకు వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి వాటిని గ్రామ పంచాయతీ ఓటరు జాబితాలో నిబంధనల ప్రకారం మార్పులు చేసి 28వ తేదీన తుది గ్రామ పంచాయతీ ఓటరు జాబితాలను ప్రచురించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి, సీపీఐ(ఎం), సీపీఐ, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, ఏఐఎంఐఎం, ఆమ్ ఆద్మీ పార్టీ, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి




నవతెలంగాణ- మిర్యాలగూడ

సీఎంసహాయనిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడలోని క్యాంపు కార్యాలయంలో చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గం పరిధిలోనీ పలు గ్రామాలకు చెందిన 18మంది లబ్ది దారులకు రూ.4,29,500 లక్షల విలువగల చెక్కులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సాయం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఉన్నం సత్యనారాయణ,, బీఆర్ఎస్ వార్డు ఇన్‌చార్జి సంతోష్ రెడ్డి, పల్లేటి భిక్షం, మర్రి గూడెం తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్,లబ్దిదారులు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

- ముగ్గురికి తీవ్రగాయాలు



నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎదురెదురుగా లారీ,కారు ఢీకొని యువతి మృతిచెందగా,ముగ్గురికి తీవ్రగాయలైన ఘటన నాగార్జునసాగర్ దెయ్యాలగండి సమ్మక్క సారక్క దేవాలయం సమీపంలో బుధవారం చోటుచేసుకుంది.స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..నాగార్జునసాగర్ వైపు వస్తున్న కారు,హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ నాగార్జునసాగర్ దయ్యాల గండి వద్ద ఎదురెదురుగా ఢీ కొనడంతో కారులో ఉన్న గద్వాల జిల్లా జోగులంబగా గ్రామానికి చెందిన శ్రావణి (37)అక్కడికక్కడే మృతి చెందగా,మిగతా ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి.గాయపడ్డ ముగ్గురిని స్థానిక కమలా నెహ్రూ దవాఖానకు తరలించడం జరిగింది.ప్రమాదంలో మృతి చెందిన శ్రావణి కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తుంది.శ్రావణి కి ఎంగేజ్మెంట్ కావడంతో తన కాబోయే భర్తతో నాగర్జునసాగర్ చూడడానికి వస్తుండడంతో సాగర్ సమీపంలో యాక్సిడెంట్ జరిగినట్లు తెలిపారు.

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ- నకిరేకల్



గురుకుల పాఠశాలల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని నకిరేకల్ లోని ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాల, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, పూర్వ జిల్లా కార్యదర్శి పండుగ తిరుమలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయులు అందరికీ జీరో వన్ జీరో పద్ధతి కింద జీతాలు చెల్లించాలని, అదేవిధంగా ఆశాస్త్రీయంగా ఉన్నటువంటి కాల నిర్ణయ పట్టికను సవరించాలని, కేర్ టేకర్లను నియమించాలని, క్యాష్ లెస్ హెల్త్ కార్డులను ఇవ్వాలని, విద్యార్థులందరికీ సరిపడా వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి కుర్మిల శ్రీనివాస్, గురుకుల పాఠశాలల ఇన్‌చార్జి యాదయ్య ఆయా పాఠశాల ప్రిన్సిపాళ్లు, మండల బాధ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

శాలిగౌరారంను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే మందుల సామెల్



నవతెలంగాణ - శాలిగౌరారం

శాలిగౌరారం మండలాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని గురజాల గ్రామంలో 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గురజాల గ్రామం నుంచి బతుకమ్మ కుంట వరకు సీసీ రోడ్డును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరగా వెంటనే కలెక్టరు కు ఫోన్ చేసి సీసీ రోడ్డుకు ప్రణాళికలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామంలో కరెంట్ లైన్ మెన్ లేరని ప్రజలు కోరగా..ఎస్ ఈ కి ఫోన్ చేసి విద్యుత్ సమస్య లు పరిష్కారం చేయాలని ఫోన్ లో కోరారు.శాలిగౌరారం మండలంలో ఆసీఫ్ నగర్ కాల్వ ద్వారా సాగునీటిని అందిస్తున్నామని .చెరువులు కుంటలను నింపుతున్నమన్నారు. గురజాల నుండి చిత్తలూర్ వరకు రోడ్డు మరమ్మతులు పనులను చేయిస్తామన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని,పిల్లలను డ్రగ్స్ ,మద్యం వైపు వెళ్లకుండా ఉన్నత చదువులు చదివించాలన్నారు.గ్రామంలోని పలువురి బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్నెబొయిన సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూని వెంకటయ్య, మాజీ సర్పంచ్ లు ననుబోతు అంజయ్య ,బండారు మల్లయ్య, భూపతి వెంకన్న ,పెరమాండ్ల నరేష్, వేముల గోపీనాథ్, కోక సాయి ,ముత్యాల ఉపేందర్, ఎర్ర సుధాకర్ ,చింత ధనంజయ్య,తోటకూరి పరశురాములు ,కడారి అంజయ్య, పనికేర కృష్ణ,బొడ్డు సోమ లింగయ్య, నరిగే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించాలి

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ -దేవరకొండ

దేవరకొండ మైనార్టీ గురుకుల పాఠశాలలో తప్పిపోయిన ముగ్గురు విద్యార్థులను సురక్షితంగా తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించాలని మాజీ ఎమ్మెల్యే ,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు తప్పిపోయిన విషయం తెలుసుకొని బుధవారం మాజీ ఎమ్మెల్యే పాఠశాలను సందర్శించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలలు అధ్వానంగా మారుతున్నాయన్నారు. కలుషిత ఆహారం తిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి నెలకొందన్నారు. గురుకులాల అధ్వాన పరిస్థితికి, విద్యార్థుల మరణాలకు విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బాధ్యుడన్నారు. కాంగ్రెస్ పాలన ఎట్లుందో చెప్పడానికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గురుకులాలే నిదర్శనమన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన గురుకులాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో మసకబారుతున్నాయని ఆరోపించారు. సీఎం ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం మానేసి ఇప్పటికైనా పాలన మీద దృష్టి పెట్టాలని సూచించారు. మొద్దునిద్రను వీడి గురుకులాల్లో విద్య, భోజనం, వసతులు కల్పించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలన్నారు.ఆయన వెంట ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

నీటి సమస్యను తీర్చాలని బిందెలతో మహిళలు ధర్నా



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

మండలంలోని గట్టికల్ గ్రామంలో ఎస్సీ కాలనీలో నీళ్ల లేక అవస్థలు పడుతున్నామని స్థానిక మహిళలు బుధవారం బిందెలతో రోడ్డుమీద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న బోరుకు కార్యదర్శి చొరవతో మోటారు రిపేర్ చేయించారని.. కానీ కరెంటు ఓవర్ లోడ్ వల్ల మోటారు నడవడం లేదన్నారు. నీళ్ల లేక ఇక్కడ కాలనీవాసులు చాలా రోజుల నుంచి ఇబ్బంది పడుతున్నారన్నారని తెలిపారు. గ్రామపంచాయతీ మోటార్‌కి ట్రాన్స్ ఫార్మర్ ఇప్పించాలని నీటి సమస్య తీర్చాలని ఈ సందర్భంగా కోరారు. ధర్నాపట్ల స్పందించిన పంచాయతి కార్యదర్శి ఏఈతో మాట్లాడి సమస్య తీరుస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో మడ్డి పుష్పలత, రంగు భాగ్యమ్మ గిలకత్తుల జానకమ్మ ఉయ్యాల పద్మ, అంకం సుజాత, మడ్డి రాజమ్మ, మడ్డి శ్రీను, అంజయ్య, గుండు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నేరేడుచర్ల

మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ యల్లబోయిన వెంకటి రూ.60 వేలు, సోమనబోయిన పెద్ద నరసయ్య రూ.60 వేలు, షేక్ షమీ రూ.15 వేలు మరియు గాడుదుల శోభ రూ.18 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి చేతుల మీదగా బుధవారం నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంచికల్ దిన్నె మాజీ ఎంపీటీసీ వీరమాచనేని కృష్ణయ్య, మండల నాయకులు వల్లంశెట్ల కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు, పెంచికల్ దిన్నె కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగ రామకృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండెం హరిబాబు, సిరికొండ రామకృష్ణ, కోడి రెక్క పవన్, నాయని సైదులు, యమ గాని నాగయ్య, యల్లబోయిన మధు, సిద్ధపంగ సైదులు, మచ్చ శ్రీను పాల్గొన్నారు.

వక్ఫ్ భూమిలో అక్రమ కట్టడాలు

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
- రాజకీయ అండదండలతో సమస్య మరింత జఠిలం





నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని కిరాణం ఫ్యాన్సీ అసోసియేషన్ భవనం వెనుక ఉన్న వక్ఫ్ బోర్డు భూమిలో జరుగుతున్న అక్రమ కట్టడాలు ప్రస్తుతం పెద్ద చర్చనీయాంశంగా మారాయి. వక్ఫ్ బోర్డు భూములు ముస్లింల ఆధ్యాత్మిక, సామాజిక అవసరాల కోసం రక్షించబడిన ఆస్తులు. అయినప్పటికీ, కొన్ని అసాంఘిక శక్తులు ఆ భూములను అక్రమంగా ఆక్రమించి, కట్టడాలు నిర్మించడమే కాకుండా, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ అక్రమాలు కొనసాగుతున్నాయి. దీనివల్ల ఆస్తి రక్షణకు సంబంధించి పెద్ద సమస్యలు తలెత్తుతున్నాయి. కాగా గత రెండు మూడు రోజుల నుంచి వక్ఫ్ స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణాన్ని యధేచ్ఛగా చేపడుతున్నారు. పిల్లర్లు వేసి గోడలు నిర్మిస్తున్న ఇంటికి స్లాబ్ వేయడానికి గాను మంగళవారం సెంట్రింగ్ కర్రలను స్థలంలో ఏర్పాటు చేశారు. దీంతో మరోమారు వక్ఫ్ బోర్డు భూమిలో అక్రమ కట్టడాలు ఏర్పాటు చేయడం సర్వత్రా విమర్శలకు గురి అవుతోంది.

సర్వే నెంబర్ 639..

ప్రధానంగా కొత్త ఫైర్ స్టేషన్ వద్ద కిరాణం ఫ్యాన్సీ భవనం ప్రక్క వీధిలో ఉన్న పీర్ల కొట్టంకు సంబంధించిన 639 సర్వేనెంబర్‌లోని 1.20 గుంటల విస్తీర్ణం గల భూమి వక్ఫ్ బోర్డ్ గెజిట్‌గా నమోదై ఉన్నది. అదేవిధంగా సర్వే కమిషన్ రిపోర్ట్ కూడా వక్ఫ్ బోర్డు స్థలంగా నమోదైనదని తేల్చిచెప్పింది. రెవెన్యూ రికార్డులో కూడా ఇనామ్ ల్యాండ్‌గా ఓఆర్‌సి సర్టిఫికెట్ పీర్ల కొట్టం పేరు మీద నమోదు అయి ఉన్నది. ఇదిగాక గతంలో కూడా లోకాయుక్త ఆదేశాలతో 639 సర్వేనెంబర్ రెవిన్యూ, వక్ఫ్ బోర్డు వారు సంయుక్తంగా సర్వే చేశారు. ఇప్పటికి కూడా ఈ స్థలం ధరణి వెబ్సైట్‌లో వక్ఫ్ బోర్డ్‌కు చెందిన స్థలంగానే చూపెట్టుతుంది. కాగా ఆనాడు కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో, జిల్లా సర్వేయర్, మండల సర్వేయర్‌ల సర్వే రిపోర్ట్ ప్రకారం 639 సర్వే నెంబర్‌ని వక్ఫ్ బోర్డుగా గుర్తించడం జరిగింది. అయినప్పటికీ కొంతమంది నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు క్రియేట్ చేసుకుని నిర్మాణాలకు పూనుకుంటున్నారు. కబ్జాదారులు తెచ్చుకున్న డాక్యుమెంట్‌లో గల సర్వే నెంబర్‌కు పీర్ల కొట్టం సర్వేనెంబర్‌కు సంబంధం లేదని ముస్లిం వర్గాలు బలంగా వాదిస్తున్నారు.

వక్ఫ్ భూముల్లో అక్రమ నిర్మాణం..

స్థానికంగా నివసించే కొందరు వ్యక్తులు వక్ఫ్ బోర్డు భూమిని అనధికారికంగా ఆక్రమించి, అక్కడ తమ స్వంత ప్రయోజనాల కోసం భవనాలను నిర్మిస్తున్నారు. ఈ భూమికి సంబంధించిన అధికారాలు వక్ఫ్ బోర్డు చేతుల్లో ఉండగా, సంబంధిత అధికారులు ఈ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు.

వక్ఫ్ బోర్డు భూములు ముస్లిం సమాజానికి చెందిన ఆస్తులు. వీటిని దానం చేసినప్పుడు ముస్లింల ధార్మిక అవసరాలను తీర్చడమే ప్రధాన ఉద్దేశ్యంగా ఉంటుంది. మసీదులు, దర్గా, ఖబరస్తాన్ లాంటి ధార్మిక, సామాజిక అవసరాల కోసం ఉపయోగించేందుకు వీటిని భద్రపరచడం అత్యవసరం. కానీ స్థానికంగా నివసించే ప్రజలు ఈ అక్రమ కట్టడాలపై సార్వత్రికంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పొలిటికల్ అండదండలు..

వక్ఫ్ బోర్డు భూమిలో అక్రమ కట్టడాలు కట్టేవారికి రాజకీయ అండదండలు ఉండటంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. కొందరు రాజకీయ నాయకుల సహకారంతో, ఆర్థిక ప్రయోజనాల కోసం ఈ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి, వక్ఫ్ భూములను రక్షించాల్సిన అధికారిక వ్యవస్థలు కొందరు స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లోనవ్వడం వల్ల, వీటిపై సరైన చర్యలు తీసుకోలేకపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిగాక పొలిటికల్ అండతో కొన్ని వాణిజ్య సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన వ్యక్తులు ఈ భూములను ఆక్రమించి, అక్రమంగా కట్టడాలు నిర్మిస్తున్నారు. రాజకీయ కూటములకు చెందిన నాయకుల ఆర్థిక ప్రయోజనాలకు మార్గం చాటుతున్నాయి. ప్రజల నుంచి వస్తున్న ఆందోళనలు, చట్టపరమైన నిబంధనలు రాజకీయ ప్రభావంతో విస్మరించబడుతున్నాయి. రాజకీయ నాయకుల అండదండల వల్లే ఈ అక్రమ నిర్మాణాలు అడ్డుకోలేకపోతున్నాయని చాలా మంది స్థానిక నేతలు ఆరోపిస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం...

సంఘవిద్రోహ కార్యకలాపాలను నివారించేందుకు ప్రభుత్వం నియమించిన అధికారులు ఈ సమస్యపై తీవ్రంగా స్పందించాలి. కానీ వాస్తవానికి, స్థానిక ప్రజలు వక్ఫ్ బోర్డు కు పలుమార్లు అధికారులను సమాచారం ఇచ్చినా, అనుకున్న స్థాయిలో చర్యలు తీసుకోలేకపోయారు. వక్ఫ్ బోర్డు, మున్సిపాలిటీ,ప్రభుత్వ అధికారులు ఈ భూముల పరిరక్షణకు శ్రద్ధ వహించకపోవడం వల్ల, అక్రమ కట్టడాల నిర్మాణం మరింత వేగంగా జరుగుతోంది. వాస్తవానికి, వక్ఫ్ బోర్డు కూడా రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొనేందుకు సరిగా వ్యవహరించకపోవడం వల్ల పరిస్థితి మరింత దుర్భరంగా మారింది.

ప్రజా ఆందోళన..

సమాజంలోని న్యాయవాది వర్గాలు, సామాజిక కార్యకర్తలు, ముస్లిం నేతలు కలిసి ఈ సమస్యపై పోరాటం చేస్తున్నప్పటికీ, ఇంకా అధికారుల నుంచి సరైన స్పందన రాలేదు. వక్ఫ్ బోర్డు తమ ఆస్తులపై జరుగుతున్న దుర్వినియోగాన్ని అరికట్టడానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటోంది. అక్రమ కట్టడాల నిర్మాణం ఆపడం, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడటం కోసం కఠిన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా, ఈ భూముల రక్షణ కోసం వక్ఫ్ బోర్డు నిరంతర పర్యవేక్షణ చేయడం ,పాలకులు ఈ సమస్యపై దృష్టి సారించడం అత్యవసరం.వక్ఫ్ బోర్డు ,మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులు కలిసి అక్రమ నిర్మాణాలపై పూర్తి స్థాయి విచారణ జరిపిఅక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, వక్ఫ్ బోర్డు భూములు భవిష్యత్తు తరాలకు సమర్థవంతంగా అందించాలని ముస్లిం వర్గాలు కోరుతున్నాయి.

సమస్యలు పరిష్కారమయ్యేవరకు పోరాటం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



నవతెలంగాణ-అర్వపల్లి

ప్రజా సమస్యల పరిష్కారం అయ్యేవరకు సీపీఐ(ఎం) పోరాటం చేస్తూ, ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మహాసభకు ఆమె హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను విస్మరించి తమ స్వార్థం కోసం పనిచేస్తున్న ప్రభుత్వాలను ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల ప్రజల అభ్యున్నతిని మరిచి కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తూ వారికి ఊడిగం చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగ యంత్రాంగాన్ని వాడుకొని ఈరోజు ఆర్ఎస్ఎస్ అడుగులకు మడుగులొత్తుతూ రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. మహిళలకు 500 రూపాయలకు వంటగ్యాస్ ఇవ్వాలని మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు వెంటనే అమలు చేయాలని అన్నారు గ్రామాలలో మన కురిసిన వర్షాల వలన అంటువ్యాధులు విపరీతంగా ప్రభలుతున్నందున వెంటనే వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి నివారణ చర్యలను చేపట్టాలని అన్నారు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే సీపీఐ(ఎం) పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసిన అవసరం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం మండల కార్యదర్శి వజ్జ శ్రీను శాఖ కార్యదర్శి చెన్నబోయిన వీరయ్య శిగ వెంకన్న రవి శ్రీను శ్రీకాంత్ రవి కుమార్ వినయ్ కొమ్ము విజయ్, చింతల రాములు, అబ్బులు పర్వట్ రాములు దేవరకొండ యాదగిరి విజయ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు అప్పగించొద్దు

- కలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ ప్రయివేట్ కంపెనీలకు అప్పగించొద్దని, ప్రభుత్వమే సంక్షేమ పథకాలను కార్మికులకు అందించాలని భవన నిర్మాణ కార్మిక సంఘాల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు)రాష్ట్ర అధ్యక్షులు గంట నాగయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్క సోమయ్య గౌడ్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు చెందే స్కీములను ప్రయివేటు, కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం అంటే వారికి లాభాలు కట్టబెట్టే చర్యలకు పూనుకోవడమేనని అన్నారు. ప్రమాదం మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రసూతి, వివాహ కానుకలకు లక్ష రూపాయలు పెంచాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అనంతుల మల్లయ్య గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సి ఐ టి యు) జిల్లా నాయకులు మాగి లింగయ్య, చిక్కుల ఉపేందర్, శీలం వేణు, వెంకన్న, మంజుల, పద్మ, జహంగీర్, తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు) జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, రామ్ నరసయ్య, గడ్డం ఉపేందర్, మరికంటి ఉపేందర్, బరపాటి శ్రీను, కుమార్, గడ్డం సైదులు తదితరులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలి

- టీపీయూఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేశ్
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ చేతుల మీదుగా ఆవిష్కరణ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉచితంగా అందించే ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి యామా రమేష్‌లు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో టీపీయూఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా అందించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. గత సంవత్సరం తమ సంఘం ఆధ్వర్యంలో అందించిన స్టడీ మెటీరియల్ వినియోగించుకొని చాలామంది విద్యార్థులు స్కాలర్షిప్ టెస్టుకు అర్హత పొందారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే. అశోక్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ ఎర్రం శెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వినాయక శోభాయాత్ర

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రతిష్ఠించిన వినాయకుని శోభాయాత్ర బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తలకు పహడీలు ధరించి, డ్రగ్స్‌ను నివారించండి అనే ప్లకార్డులు చూపిస్తూ ఆనందోత్సహంలో బ్యాండ్ బాజాల నడుమ కోలాట నృత్యాలను చేస్తూ తిరుమలగిరి ప్రధాన కూడల్లో నిమజ్జన శోభాయాత్రను చేపట్టారు. చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ పాల్గొని సమాజానికి నష్టం తొలగించే మాదకద్రవ్యాలను నియంత్రించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వినాయకుని శోభాయాత్రలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి అనే ప్లాకార్డును ధరించి సమాజానికి అవగాహన కల్పిస్తూ శోభా యాత్రలో పాల్గొనడం మంచి ఆలోచన చేయడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ నగేష్ మరియు విద్యార్థులను ఎస్ఐ సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నగేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా దోసపాటి శ్రీను



నవతెలంగాణ-మోతె

సీపీఐ(ఎం) మోతె గ్రామ కార్యదర్శిగా దోసపాటి శ్రీనును బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనని పార్టీ ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.

21వరకు అభ్యంతరాల స్వీకరణ



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 13న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ జాబితాలపై ఈనెల 21 వరకు అభ్యంతరాలు ఆక్షేపణం ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోనే కలెక్టర్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశ నిర్వహించి మాట్లాడారు. గ్రామస్థాయిలో ముసాయిదా జాబితాలను స్థానిక గ్రామపంచాయతీ మండల అభివృద్ధి కార్యాలయంలో జాబితా ప్రదర్శించడం జరిగిందని అట్టి జాబితాపై అభ్యంతరాలు ఆక్షేపణలు ఉంటే ఈనెల 21లోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని తెలిపారు. పార్టీ అభ్యంతరాలను పరిశీలించి ఈనెల 26 లోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. తుది ఫోటో ఎలక్ట్రాన్ జాబితాను ఈనెల 28న ఆయా గ్రామపంచాయతీ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. 18న జిల్లాస్థాయి 19న మండల స్థాయిలో జరిగే సమావేశాలకు అన్ని పార్టీల ప్రజాప్రతినిధులను తప్పక పిలవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ వివి అప్పారావు, డిపిఓ నారాయణరెడ్డి ,ఎలక్షన్ సూపర్నెంట్ శ్రీనివాసరాజు, డి సెక్షన్ సూపర్డెంట్ పద్మారావు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం శ్రీనివాస్ ,బిజెపి పార్టీ నుండిఆబీద్, సిపిఎం పార్టీ నుండి కోటా గోపి, బిఆర్ఎస్ పార్టీ నుండి సత్యనారాయణ ,బీఎస్పీ పార్టీ నుండి స్టాలిన్ ,న్యుడెమోక్రసీ డేవిడ్ కుమార్, ప్రజావాణి పార్టీ నుండి లింగిరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మతతత్వవాదులకు వ్యతిరేకంగా పోరాడేది కమ్యూనిస్టులే



నవతెలంగాణ-నేరేడుచర్ల

మతతత్వ వాదులకు, సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులు మాత్రమే అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొదమ గుండ్ల నగేష్ అన్నారు. బుధవారం మండలంలోని పెంచికల దిన్నె గ్రామంలో సీపీఐ(ఎం) శాఖ మహాసభలో పాల్గొని మాట్లాడారు. ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి ఈ మహాసభలు జరుపుకొని కిందిస్థాయి నుంచి నుండి ఆల్ ఇండియా కార్యదర్శి వరకు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. భారతదేశ లౌకిక తత్వానికి వ్యతిరేకంగా ఒకే దేశం ఒకే ప్రజ అనే నినాదంతో ఈ దేశంలో లౌకిక తత్వానికి విఘాతం కలిగించే విధంగా ప్రయత్నం చేస్తుందన్నారు. శాస్త్రీయ విధానాన్ని భౌతికవాదాన్ని పక్కకు పెట్టి భావజాలాన్ని అమలు చేయాలని చూస్తుందని ఆయన అన్నారు. కొత్త రేషన్ కార్డు అర్హులైన వారి అందరికీ పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అందుకు ఈ మహాసభలు ఒక వేదిక కావాలని ఆయన కోరారు. ఈ మహాసభకు గౌరయ్య అధ్యక్ష వహించగా ఈ మహాసభల్లో తిరిగి సీపీఐ(ఎం) పెంచికలదిన్నె గ్రామ శాఖ కార్యదర్శిగా అల్వాల శ్రీధర్ ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను మండల నాయకులు మర్రి నాగేశ్వరరావు నందమూరి బాబురావు సుంకరి వెంకటేశ్వరరావు బొప్పని రాణమ్మ పాలకూరి రాములమ్మ నారాయణ రేబిల్లి బిక్షం జె రవి దుబాసి శీను సైదమ్మ నారాయణరావు గ్రామ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

గోపాల మిత్ర భవనాన్ని వినియోగంలోకి తేరూ..!

- మూగ జీవాలపై కరుణతో భూమి దానం
- కంప చెట్లపాలైన దాతల ఆశయం



నవతెలంగాణ-అర్వపల్లి

మూగ జీవాలపై కరుణతో లక్షల విలువైన స్థలాన్ని దాతలు విరాళంగా ఇచ్చారు.. దానికి ప్రభుత్వం నిధులిచ్చి భవనాన్ని నిర్మించింది. భవన నిర్మాణం పూర్తయి దాదాపు ఎనిమిదేండ్లు అయినప్పటికీ, దాన్ని ప్రారంభించి వినియోగంలోకి తేవడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు క్షణం తీరిక లేకుండా పోతున్నారు. దీంతో దాతల ఆశయం నీరుగారుతుండగా, ప్రభుత్వ నిధులు మాత్రం కంపచెట్ల పాలవుతున్నాయి.

వివరాల్లోకి వెళితే.. గ్రామాల్లో గోపాల మిత్రలు అందుబాటులో ఉండి, పశువులు, జీవాలకు వైద్యాన్ని అందించుటకు గోపాల మిత్ర భవనాలను గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించింది. జాజిరెడ్డిగూడెం గ్రామంలో గోపాల మిత్ర భవనాన్ని నిర్మించడానికి అవసరమైన స్థలాన్ని దాతలు విరాళంగా అందించగా, ప్రభుత్వం రెండు గదులతో కూడిన భవనాన్ని సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించింది. ఈమేరకు ఆ భవనాన్ని ఎనిమిదేండ్లయినా ప్రారంభించడానికి ఎవరూ ముందుకు రాలేదు. వర్షాకాలంలో వివిధ రోగాలు సోకే పశు, పక్ష్యాదులకు చికిత్స చేయించాలంటే 3 కి.మీ. దూరంలో అర్వపల్లిలో ఉన్న పశు వైద్యశాలకు వెళ్ళాల్సి వస్తుంది. దీని వల్ల ఆర్థికంగా భారంతో పాటు సమయం కూడా వృధా అవుతున్నట్లు రైతాంగం వాపోతోంది. గోపాల మిత్ర భవనాన్ని వినియోగంలోకి తెస్తే జాజిరెడ్డిగూడెంతో పాటు తుంగగూడెం, కొత్తగూడెం, గొల్లగూడెం గ్రామాల రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది.

తక్షణమే వినియోగంలోకి తేవాలి: నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్



లక్షల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించిన గోపాల మిత్ర భవనం ఎనిమిది ఏండ్లుగా ప్రారంభించక పోవడంతో రైతులు, పశువులు, గొర్రెల కాపరులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలి.

సీజ్ చేసిన వాహనాల వేలం

నవతెలంగాణ-హుజూర్ నగర్

హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్లో సర్కిల్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ చేయబడిన 25 వాహనాలకు ఈనెల 20న శుక్రవారం ఉదయం వేలంపట జరుగుతుందని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి తెలియజేశారు. వేలం పాటలో పాల్గొన వారు అదే రోజు ఉదయం 9 గంటలకు స్టేషన్లో ముందుగా ధరావత్ చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చునని తెలియజేశారు.

ప్రజాపాలన దరఖాస్తులను రెండవసారి తీసుకోవాలి

నవతెలంగాణ-చిలుకూరు

గతంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తులను మరోసారి నిర్వహించి తీసుకోవాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోవిలేకరులతో మాట్లాడుతూ గతంలో అనివార్య కారణాల వలన దరఖాస్తు చేసుకోలేకపోయిన వారికి మరొక అవకాశం ఇచ్చి ఒక నిర్దిష్టమైన గడువును నిర్ణయించి నూతన దరఖాస్తులను తీసుకోవాలన్నారు. గతంలో అనివార్య కారణాల వలన దరఖాస్తు చేసుకో లేకపోవడం వలన గ్యాస్ కరెంటు వంటి అవకాశాలను ప్రజలు కోల్పోతున్నారన్నారు. ఆయన వెంట సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు రైతు సంఘం మండల అధ్యక్షులు లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారా సాని వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిల్లి వీరమల్లు అమరే బోయిన కృష్ణ గట్టు లింగయ్య పాల్గొన్నారు

వెంకటాద్రి మృతి బాధకరం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-మునగాల

మాజీ జర్నలిస్టు రిటైర్డ్ గ్రంథాలయ అధికారి గంధం వెంకటాద్రి మృతి తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. బుధవారం మునగాల మండల కేంద్రంలోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్స రాలు పాటు జర్నలిజం లో పని చేసి మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలు వెలుగు తీయటంలో వెంకటాద్రి ప్రముఖమైన పాత్ర పోషించారన్నారు. ఆయన నిస్వార్థంగా పనిచేసిన ధన్య జీవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి కిన్నెర వెంకన్న డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, సామాజిక కార్యకర్త గంధం సైదులు నివాళులర్పించారు.

అధికారుల నిర్లక్ష్యంతో ఎండుతున్న పంటలు

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాసు



నవతెలంగాణ-హుజూర్ నగర్

ఇరిగేషన్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ముత్యాల మేజర్ కాలువకు పడిన గండ్లు పూడ్చటానికి టెండర్లు పిలవడం ఆలస్యం జరిగి పంటలు ఎండిపోతున్నాయని రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాసు అన్నారు. బుధవారం పంట పొలాలను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. గత 20 రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలకు మేజర్ కాల్వకు పడిన గండిని నేటికీ పూడ్చక పోవటంతో రైతుల పంటలు ఎండిపోయి ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. వర్షాల వల్ల రైతులు 500 ఎకరాలలో పంటలు నష్టపోతే గండిని పూడ్చక పోవడం వలన నీరు రాక పంటలు ఎండిపోయి 50 వేల ఎకరాలలో పంటలను నష్టపోవలసిన పరిస్థితి వచ్చింది అన్నారు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి వెంటనే నీటినివిడుదల చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు మామిడి నరసయ్య జక్కుల రమేష్ అంజయ్య రమణ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | సెప్టెంబర్ 19, 2024 | www.navatelangana.com

శివసేన ఎమ్మెల్యే సంజయ్‌గైక్వాడ్ వ్యాఖ్యలు అర్థరహితం



నవతెలంగాణ-రామన్నపేట

లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీ పై మహారాష్ట్ర షిండే గ్రూప్ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తాటిపాముల శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సంజయ్ గైక్వాడ్ రాహుల్‌గాంధీ నాలుక కట్ చేసి తీసుకువస్తే రూ.11 లక్షల రివార్డు ఇస్తామంటూ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.ఆ వ్యాఖ్యలను ఆయన వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

వడపర్తి ఆగా చెరువులోకి గోదావరి నీళ్లివ్వాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామ పరిధిలో గల ఆగ చెరువులోకి కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా గోదావరి జిల్లాలో అందించాలని కోరుతూ జిల్లా నీటిపారుదల శాఖ డీఈకి సీపీఐ(ఎం) మండల కమిటీ అధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ మాట్లాడుతూ భువనగిరి మండలం వడపర్తి గ్రామ పరిధిలో ఆగ చెరువులోకి కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా గోదావరి నీరందించాలని కోరారు.ఆ గ్రామంలో చెరువు చుట్టు ప్రక్కల గ్రౌండ్‌వాటర్ తగ్గిపోవడం వల్ల వరి చెనులు ఎండిపోతుండడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారన్నారు.తుర్కపల్లి మండలం నుండి గొల్లగూడెం ,పల్లెపహాడ్ గ్రామాల మీదుగా కొత్త బావి తండా చెరువులోకి కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా ఈ చెరువు నింపితే పెద్దతండం, రుస్తాపురం చెరువుల నుండి కాలువలు లేకుండా వడపర్తి ఆగా చెరువు నిండడంతో పాటు హనుమపురం, మద్దెలపల్లి చెరువు నిండుతాయన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో వడపర్తి మాజీ ఉపసర్పంచ్, సీపీఐ(ఎం) మండల కమిటీసభ్యులు పాండాలమైసయ్య,రైతులు ఎం.వెంకటేశం, ఎం.మల్లేశం,ఎం.సుదర్శన్,ఎం.రాజు, సి.ప్రవీణ్,ఎం.శ్రీశైలం, ఎం.నర్సింహ, ఎం.ముత్తయ్య ఉన్నారు.

ఓట్ల రాజకీయం కోసం చరిత్రను వక్రీకరిస్తారా

- తెలంగాణ సాయుధరైతాంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఓట్ల రాజకీయం కోసం చరిత్రను వక్రీకరిస్తారా, మహోజ్వలంగ సాగిన సాయిధరైతంగా పోరాటానికి కమ్యూనిస్టులు నాయకత్వం వహించి రాచరికనికి భూస్వాముల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టుది,కమ్యూనిస్టుల పోరాటాన్ని కీర్తించాలి.ఈ పోరాటంలో ఆర్‌ఎస్ఎస్ పాత్ర ఆవగింజంత లేదు.తెలంగాణ సాయుధ రైతంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనని తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం ద్వారా ఎర్రజెండా నాయకత్వంలో నైజాం నవాబుల కోరలు పీకిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని పిలాయిపల్లి గ్రామంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 200 ఏండ్ల పాటు తెలంగాణలో



నిజాం నవాబుల పాలన కొనసాగిందన్నారు ఇక్కడ భూములన్ని జమీందారులు,జాగీర్‌దారుల చేతులలో ఉన్నవని గుర్తు చేశారు.తెలంగాణ ప్రాంతంలో వెట్టిచాకిరి దొరల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు.ఈ పోరాటంలో దొడ్డి కొమురయ్య మొదటితూటాకే బలయ్యారని గుర్తు చేశారు.ఈ పోరాటం మూలంగా వెట్టిచాకిరి నుంచి ప్రజలకు విముక్తి కలిగించిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సుమారు వేలాదిమంది కమ్యూనిస్టు యోధులు మరణించారన్నారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తికోసం రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిముల పోరాటంలో మల్చుడాన్ని బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. అలాంటి అసత్య ప్రచారాలను తెప్పికొట్టాలని పిలుపునిచ్చారు తెలంగాణ ప్రాంతానికి నిజాం నవాబు రాజు అయితే ఆయన కింద పనిచేసింది జమీందారులు,జాగీర్‌దారులు హిందువులేనన్నారు.అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన ఎర్రజెండా పార్టీ అండగా ఉంటుందన్నారు.పార్టీ సీనియర్ నాయకులు గూడూరుఅంజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో జాతి,కులం, మతం ప్రాంతాలకతీతంగా నిజాంనవాబుకు వ్యతిరేకంగా నిర్వహించిన మహోత్తర పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమన్నారు.గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి ,గడ్డం వెంకటేశ్, వనం రాజు, కోట రామచంద్రారెడ్డి, సింగల్‌విండో డైరక్టర్ అందేలా జ్యోతిఅశోక్,మంచాల మధు,పత్తి భిక్షపతి పాల్గొన్నారు.

27న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసారం యువజనుల సర్వీసుల శాఖ, యాదాద్రి- భువనగిరి అధ్వర్యంలో జిల్లా స్థాయి సాంస్కృతిక,ఈ కింద తెలుపబడిన అంశాలలో ఈ నెల 27న యువజనోత్సవ పోటీలు నిర్వహించడానికి కలెక్టర్ హనుమంతుకె.జెండగే నిర్ణయించారని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కే.ధనంజయ్య తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన 15 సవంత్సరాలు పూర్తి కాబడి మరియు 29 సవంత్సరాలలోపు వయస్సు ఉన్న యువతి, యువకులకు ఈ కింద అంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫోక్ డ్యాన్స్ (గ్రూప్),ఫోక్ డ్యాన్స్ (సోలో),ఫోక్ సాంగ్ (గ్రూప్),ఫోక్ సాంగ్ (సోలో) పోటీలోని ప్రతి అంశంలోని విజేతలను నిర్ణయించి ఒకటవస్థానం పొందిన వారిని హైదరబాద్ లో నిర్వహించు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. పోటీలు ఈ కింద తెలుపబడిన షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామన్నారు.జిల్లా స్థాయి పోటీలు నిర్వహించే తేదీ,ప్రారంభ సమయం27 సెప్టెంబర్ 2024 ఉ: 9:00 పోటీలో పాల్గొనే వారు యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు.జిల్లా స్థాయి పోటీలు భువనగిరి ఖిల్లా, యాదాద్రి జిల్లాస్థాయి పోటీలలో పాల్గొను యువతి యువకుల వయస్సు పోటీ నిర్వహించు తేదీ నాటికి 15 సవంత్సరాలు పూర్తికాబడి 29 సవంత్సరాలలోపు ఉండాలన్నారు. గత (3) సవంత్సరాలలో నిర్వహించబడిన జాతీయ యువజనోత్సవాలలో పాల్గొనియున్న యువతి యువకులు గాని గ్రూప్ లు గాని ప్రస్తుతం నిర్వహించబడుతున్న యువజనోత్సవాలలో పాల్గొనడానికి అనుమతించబడరన్నారు.ఆసక్తి గల యువతీ, యువకులకు తమ ఎంట్రీ దరఖాస్తులను యువజన సర్వీసుల కార్యాలయం, యాదాద్రి భువనగిరికి చెందిన సిబ్బంది యొక్క ఈ చరవాణి 8309992451 ద్వారా నియమనిబంధనలు తెలుసుకొని అవే చరవాణిల ద్వారా పోటీలలో పాల్గొనే వారు తమ తమ పేర్లను తేదీ 24-09-2024 సాయంత్రం 5.00 గంటల లోపు వాట్సాప్ ద్వారా గాని లేదా ఫోన్ ద్వారా గాని ఆఫీసు పనిదినాలలో నమోదు చేసుకోవాలని కోరారు.

మార్కెట్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్యరెడ్డి, కైలాస పురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, వంగ పల్లి ఆంజనేయ స్వామి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రాంరెడ్డి, భువనగిరి వాసవి క్లబ్ అధ్యక్షులు ఆకుల రమేశ్,ఐవీఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రమేశ్, కనకరాజు, సముద్రాల వెంకటేశ్ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

నవతెలంగాణ మోత్కూర్

మోత్కూర్‌లో ఉన్న పెద్ద చెరువులో అక్రమంగా నిర్మించిన కట్టడాలను, మెయిన్ రోడ్డు డ్రైనేజీ విస్తీరణ పట్ల కోమటి జనార్దన్ బుధవారం జిల్లా



అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం యువత కోమటి జనార్ధన్ మాట్లాడుతూ భవితరాలకు ఉపయోగ పడే గొలుసు కట్టు పెద్ద చెరువు విస్తీర్ణం 95.14 ఎకరాలు సర్వే నెంబర్ 430 ఉన్న పెద్ద చెరువును కల క్రమిన కబ్జా చేస్తున్నారన్నారు.ఈ గొలుసు కట్టు చెరువు ద్వారా మోత్కుర్, అడ్డగూడూరు మండల వివిధ గ్రామాలకు ఈ చెరువులు నిండి,సాగు తాగు నీరుకు ఉపయోగపడుతుందని తెలిపారు.ముదిరాజులకు బతకడానికి ఆసరాగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం యువత బండారి చిరంజీవి,దొంతి శ్రీను, ఎడ్ల నరేష్,పంజల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలోని కాటమయ్యనగర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కటకం లక్ష్మి కుటుంబాన్ని పద్మశాలి చేయూత సభ్యులు చిక్కశ్రావణ్ ఆధ్వర్యంలో పరామర్శించారు . ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేశారు. 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జెల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ వేలంపాట రూ.23516

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని భోగారం గ్రామంలో శ్రీ రాఘవేంద్ర యూత్ ఏర్పాటుచేసిన వినాయక మండపంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో బోగారం గ్రామానికి చెందిన గోగు మహేశ్వరి సత్యనారాయణ యాదవ్ దంపతులు 23516 రూపా యలకు వేలం పాడి లడ్డూను దక్కించుకున్నారు. నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి దంపతులకు యూత్ సభ్యులు లడ్డూను అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి ప్రసాద్, కూనూరు రాజు, గుంతకల్ల నవీన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మెట్టు శ్రావణ్, బద్దుల మహేష్, కూనూరు నరేష్, నేరేడు సురేష్, బొడ్డుపల్లి హరిప్రసాద్, గోగు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా వినాయక శోభాయాత్ర

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ గణేశ్ ఉత్సవ కమిటీ గణపయ్య యువజన నాయకులు ఎడ్ల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వినాయక శోభాయాత్రను నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.తదనంతరం 11 రోజుల పాటు ఘనంగా పూజలందుకున్న ఘననాథుని గ్రామ పురవీధుల గుండా డోలు వాయిద్యాలతో, డప్పు చప్పుళ్లతో ఉరేగించి నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించి గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో సమిఉద్దీన్,మోర నర్సిరెడ్డి, ఎడ్ల దర్శన్‌రెడ్డి, దొంకేన ప్రభాకార్, ఉడుత ఆంజనేయులు, దొంకేన అశోక్, మోర రాంరెడ్డి, వల్లందాసు పరమేశ్, ఎడ్ల లింగారెడ్డి, కైతాపురం ఆంజనేయులు, ఎండి బాబా,మెరుగు లక్ష్మణ్, షాబీర్,భిక్షపతి,సత్యనారాయణ,వెంకటేష్,విమలాకర్, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బేగంపేటలో పోషణ్ మహా కార్యక్రమం

నవతెలంగాణ-రాజపేట

రాజపేటసెక్టార్‌లోని బేగంపేట గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సూపర్వైజర్ రమణ అధ్యక్షతన బుధవారం పోషణ్‌మహా కార్యక్రమం నిర్వహించారు.సమావేశానంతరం ఆరు నెలలు నిండిన చిన్నారికి అన్నప్రాసన చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, ప్రభావతి, వసంత, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ ఆయాలు, తల్లులు, పిల్లలు కిశోర బాలికలు పాల్గొన్నారు.రాజపేట సెక్టార్‌లోని రాజాపేట మండలకేంద్రం, పాముకుంట, కాషాగూడెం, మల్లగూడెం, నిమిల,పిట్టలగూడెం, నర్సాపురం, బసంతాపురం చల్లూరు, కాల్వపల్లి, రేణిగుంట గ్రామాలలో తల్లుల సమావేశం నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,తల్లులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. జీపీ కార్మికులు నిత్యం అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వంకొద్దిగా జీతం పెంచి మల్టీపర్పస్ విధానం పేరుతో కార్మికులతో అన్ని రకాల పనులను చేయించడం సరికాదన్నారు.మహిళలను సైతం వాటర్‌ట్యాంకులపైకి ఎక్కి శుభ్రం చేయమని ఆదేశించడం అధికారులకు తగదన్నారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో 4నెలల నుండి7 నెలల వరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. కార్మికులు కుటుంబ నిర్వహణ ఎలా చేస్తారని ప్రశ్నించారు.నిత్యావసర వస్తువుల ధరలు, వైద్యవిద్య ఖర్చులన్ని పెరిగి అనేక ఇబ్బందులు పడుతున్న కార్మికుల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదన్నారు.కార్మికులందరికీ ఒకే తరహా జీతం ఇవాలని కోరారు.ప్రభుత్వమే బీమా పాలసీకి సంబంధించిన డబ్బులు ఇవ్వాలన్నారు.సంవత్సరానికి రెండు జతల బట్టలు,చెప్పులు,టవల్ ఇవ్వాలన్నారు. ప్రమాదములో మరణించిన వారికి రూ .10లక్షల ఎక్స్రేషియా ఇవ్వాల న్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.జీవో నెంబర్ 51ను సవరించాలని,ఐదేండ్లు సర్వీసు ఉన్న వారిని పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందిపై పంచాయతీ కార్యదర్శుల వేధింపులు. ఇష్టముంటే చేయండి లేకపోతే వెళ్లిపోండి అనే బెదిరింపులు మానుకోవాలని కోరారు. అదేవిధంగా ఈనెల 30వ తేదీ నాటికి పెండింగ్‌లో ఉన్న వేతనాలు మొత్తం చెల్లించాలని లేనియెడల గ్రామపంచాయతీ సిబ్బందిచే ఎండిఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కు అందజేశారు ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు భద్రగోని వెంకటేశం, రేవనపల్లి వీరస్వామి,ఏర్పుల సైదులు, వాంకుడు మోత్యా,కోమా,నందిపాటి అండాలు,రొమ్ముల క్రాంతి,అనంతల లింగస్వామి పాల్గొన్నారు.



హనుమాపురంలో కుక్కల ఆస్పత్రిని రద్దు చేయాలి



- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామంలో కుక్కల హాస్పిటల్‌ను రద్దు చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ కలెక్టర్ హనుమంతు కే.జెండగేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాపురం గ్రామంలో సర్వేనెంబర్ 28 లో కుక్కలకు సంబంధించిన ఆస్పత్రిని ఎలాంటి సమాచారం లేకుండా, గ్రామసభ తీర్మానం లేకుండా పాలకుల ఇష్టానుసారంగా మున్సిపల్ అధికారులకు భూములు ఇచ్చారన్నారు. అధికారులు కుక్కలకు సంబంధించిన ఆస్పత్రిని నిర్మించారన్నారు.కుక్కల ఆపరేషన్ పేరుతో గ్రామాల్లో, పట్టణాల్లో కుక్కలను పట్టుకొచ్చి గ్రామంలో విడిచిపెట్టారన్నారు.ఆ కుక్కలు గ్రామస్తులపై,గొర్రెలపై దాడులు చేస్తున్నాయని విమర్శించారు.కొన్ని కుక్కలు ఆ ప్రాంతంలో చనిపోవడం వల్ల ఆ ప్రాంతం అంతా దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు.దీంతో దగ్గరలో ఉన్నశ్మశానవాటిక, మల్లన్న గుడికి, ఎల్లమ్మ గుడికి,కాటమయ్య గుడికి, ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద దుర్వాసన వెదజల్లుతుందన్నారు.ఆస్పత్రిలో పనిచేసే సిబ్బంది దొంగతనాలకు అలవాటు పడ్డారని, ఆగస్టు 13వ తేదీన మైలారం స్వామికి చెందిన 13 గొర్రెలను, ఆగస్టు 21వ తేదీన దుర్గం సురేష్‌కు చెందిన నాలుగు గొర్రెలను, సెప్టెంబర్ 4వ తేదీన తోటకూర చంద్రయ్యకు చెందిన చెందిన 15 గొర్రెలను ఎత్తుకెళ్లారని విమర్శించారు.సీసీ కెమెరాల ద్వారా ఆ వ్యక్తులను గుర్తించగా ఆస్పత్రికి సంబంధించిన సిబ్బందిగా నిర్ధారణ అయ్యిందన్నారు. వారిని పోలీసులు అరెస్టు చేసి, ఆటోను సీజ్ చేసినట్టు తెలిపారు. ఆస్పత్రి నిర్మాణం ప్రమాదకంగా ఉన్నందున వెంటనే ఆస్పత్రి నిర్మాణాన్ని రద్దుచేసి గ్రామ ప్రజలను కాపాడాలని, గొర్రెల దొంగతనాలను నివారించి, గొర్ల కాపరులకు న్యాయం చేయాలని, కుక్కల ఆస్పత్రికి సంబంధించిన సిబ్బంది దొంగతనాలకు పాల్పడ్డారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో పండుగసురేష్, ఎర్రబోయినకిష్టయ్య,నాయీనిబాలయ్య, మైలారంస్వామి, దుర్గం నర్సింహ, ఎర్రబోయినఅంజయ్య ముద్దం కొమురయ్య, ఎర్రబోయిన వెంకటయ్య, కాసరబోయిన రమేష్, జానమల్లేశ్, సోమరాములు, గోరింకల ఆంజనేయులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలకేంద్రంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలసభ్యులను బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పరామర్శించారు.ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పట్టణంలో కర్రే రాములు అనారోగ్యంతో మృతిచెందగా వారికి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. రిపోర్టర్‌గా పని చేస్తున్న జహంగీర్ సతీమణి గుండె పోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరా మర్శించారు.ఆలేరు పట్టణానికి చెందిన కాసులబాద హరిబాబు అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, నేషనల్ గ్రీన్ కోర్ (ఎన్ జీ సి) ఎన్ సి సి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన , చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు విఘాతం కల్పిస్తున్న కారణంగా , ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయని, ఎండ వేడి పెరిగినా, వానలు కురవడం లేదన్నారు. అడవులు తగ్గిపోయినా, కాలుష్యం ఎక్కువైన ఇలాంటి అనర్థాలన్నీ ఓజోన్ పొరను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు . పాలపై మీగడల ఈ ఓజోన్ అనే వాయువు,భూమి చుట్టూ ఓ పొరలా అల్లుకొని ఉంటుందని తెలియజేశారు.ఓజోన్ పరిరక్షణ దినోత్సవం , దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీసీ ఇన్‌చార్జి రెడ్డిపల్లి సైదులు, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్, ఉపాధ్యాయులు నరేంద్ర స్వామి, స్వర్ణలత, సత్యనారాయణ, పోరెడ్డి రంగయ్య, సత్యనారాయణ రెడ్డి, జె సైదులు, పూల నాగయ్య, పరమేశ్, శంకర్‌రెడ్డి, సుజారాణి, రోహిణి, రాధిక, జ్ఞానప్రసూన, హేమలత పాల్గొన్నారు.



బూరుగుపల్లిలో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రాజపేట

ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై నాగుల ఉపేందర్‌యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం..బూరుగుపల్లి గ్రామానికి చెందిన బొంత నర్సింహులు (48) గ్రామంలో రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. 8 ఏండ్ల కింద అతని భార్య అనారోగ్యంతో మృతి చెందడంతో మద్యానికి బానిసయ్యాడు. కొన్ని రోజుల నుంచి మూర్ఛ వ్యాధితో బాధ పడు తున్నాడు. మంగళవారం రాత్రి ఇంట్లో సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.మృతుని కుమారుడు బొంత ప్రశాంత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం తెలిపారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా 19వ వార్డులోని హైండ్లూమ్ మార్కెట్ రోడ్డు, చౌటుప్పల్ కాంప్లెక్స్ నందు స్వచ్ఛత హీ సేవను నిర్వహించారు. పరిసరాలను చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేశారు. వ్యాపారస్తులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వద్దు బట్ట సంచులను వాడాలని సూచించారు. ఒక ప్లాస్టిక్ కవర్ భూమిలో కరగడానికి 500 సంవత్సరాలు పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ యాజమాన్యం గోశిక కరుణాకర్, ములుగు లక్ష్మయ్య, గోశిక పాండు, కోడి వనిత, మసరం యాదగిరి, సుంకి గణేశ్, విష్ణు, మహేందర్‌రెడ్డి, మల్లేశం, సత్యనారాయణ, మమత, వార్డు ఆఫీసర్స్ శ్రీలత, కుమారస్వామి, మహేశ్, హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ వేణుకుమార్, బిల్ కలెక్టర్లు లింగాల బాలరాజు, బుచ్చిరాములు, మహిళలు పాల్గొన్నారు.



యోగాసన క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ట్రినిటీ విద్యార్థులు

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 28,29 తేదీల్లో నిజామాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ యోగాసన రాష్ట్రస్థాయి పోటీలకు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. నల్లగొండలో నిర్వహించిన ఫిఫ్త్ లెవల్ జిల్లా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ యోగాసన పోటీల్లో 37 మంది విద్యార్థులు పాల్గొనగా తొమ్మిది మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల అభినందించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు పి.సాత్విక్, బి.చరణ్‌సాయి, కె.శ్రీగణేశ్, ఎ.మణిదీప్, బి.మణి, అక్షిత, ప్రీతిచరణ్య, కీర్తి, లోహిత ఉన్నారు. ఈ కార్యక్రమంలో యోగాసన టీచర్ గోపాల్, పీఈటీలు కిరణ్, సుమతి పాల్గొన్నారు.



స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు అందించే సహకారంతో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని భువనగిరి మండల విద్యాశాఖాధికారి నాగవర్ధన్‌రెడ్డి కోరారు. బుధవారం భువనగిరి మున్సిపల్ పరిధిలోని హుస్నేన్‌బాద్ ప్రాథమిక పాఠశాలలో గివ్ ఫర్ గుడ్ సంస్థ వ్యవస్థాపకురాలు సమాఖ్య సహకారంతో అందించిన నోట్ బుక్స్ , స్టేషనరీ, స్నాక్స్ ను విద్యార్థులకు అందించారు. అలాగే హుస్నేనాబాద్ ప్రాథమిక పాఠశాలలో చదివి ఉపాధ్యాయుడైన పూర్వ విద్యార్థి ఎం. శశికాంత్ అందించిన కంప్యూటర్‌ను కూడా ఎంఈఓ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.అమరేందర్‌రెడ్డి, గివ్‌ఫర్ గుడ్ సంస్థ వ్యవస్థాపకులు సమైఖ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.శశికాంత్, పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మెన్ బి.రాంప్రసాద్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు

ధరణిలో పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లను త్వరగా పరిష్కరించాలనిఅడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బెన్‌షాలోమ్ ఆఫీసర్లను ఆదేశించారు.మోత్కూరు తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ధరణిలో పెండింగ్‌లో పనులను డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలను అడిగి తెలుసుకున్నారు అప్లికేషన్లను రోజుల తరబడి ఎందుకు పెండింగ్ పెడుతున్నారని, సుమారు 60కి పైగా పీడీసీ అప్లికేషన్ పాస్‌బుక్ డేటా కరెక్షన్ అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అవి ఏ స్టేటస్‌లో ఉన్నాయన్నది పరిశీలించి వెంటనే వాటన్నింటినీ క్లియర్ చేయాలని ఆదేశించారు.కోర్టు కేసులు ఉన్న వాటిని కూడా వీలైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు.ఆయన వెంట డీటీ ఉపేందర్, ఆర్ఐలు సుమన్, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రకుమార్, సర్వేయర్ ఖాజాఫరీదుద్దీన్, ఏఎస్ఓ కృష్ణ ఉన్నారు.



20న మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని 11 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని, వారిని ఈనెల 20న సన్మానించనున్నట్టు ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుధవారం తెలిపారు.ఎంపికైన రాజపేట బాలికల ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు బి.మంజుల, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ టీచర్ ఏ. మాధవి లత, చల్లూరు ఉన్నత పాఠశాల పిడి కే. వరలక్ష్మి, పాముకుంట ఉన్నత పాఠశాల గణిత స్కూల్ అసిస్టెంట్ టీచర్ డి. గణేష్, రఘునాథపురం ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సోషల్ టీచర్ కే సత్యనారాయణ, దూది వెంకటాపురం ఉన్నత పాఠశాల బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ ఆర్. రవీందర్, రాజపేట ప్రాథమిక పాఠశాల టీచర్ నమిల శ్రీమతి, సోమవారం ప్రాథమిక పాఠశాల టీచర్ ఏ. అమృత, నేమిల ప్రాథమిక పాఠశాల టీచర్ ఎండి అబ్దుల్ అఖి, కుర్రారం ప్రాథమిక పాఠశాల టీచర్ ఈ. సౌజన్య బొందుగుల ప్రాథమిక పాఠశాల టీచర్ కే. రజితలను రాజపేటలోని మీనాక్షి ఫంక్షన్ హాలులో సన్మానిస్తామన్నారు.

మార్కెట్ డైరెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇటీవల ఆలేర్ వ్యవసాయ మార్కెట్ కమిటీగా డైరెక్టర్‌గా ఎంపికైన, పట్టణానికి చెందిన సముద్రాల సత్యంను రాష్ట్ర ధార్మిక పరిషత్ ఆధ్యాత్మిక చైర్మెన్ వంగపల్లి అంజయ్య స్వామి శాలువాతో బుధవారం ఘనంగా సన్మా నించారు. మార్కెట్ డైరెక్టర్ మూడోసారి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రైతు సమస్యల పరి ష్కారానికి కృషి చేయాలని సూచించారు.



లడ్డూ వేలం ద్వారా వచ్చినడబ్బుతో గ్రామాభివృద్ధికి తోడ్పాటు

నవతెలంగాణ-చింతపల్లి



మండలంలోని సాయి రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గణేష్ ఉత్స కమిటీ యువకులు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకుంటూ నేటి యువతకు తీసిపోనట్టుగా ఆదర్శంగా నిలుస్తున్నారు. సాయి రెడ్డిగూడెం గ్రామంలో పది సంవత్సరాల నుండి లడ్డూ వేలం ద్వారా వచ్చిన డబ్బులతో దేవాలయ కమిటీకి 5 లక్షల రూపాయలతో స్థలం కొనుగోలు చేశామని అనంతరం రేకుల షెడ్డు వేశారని, మిగతా డబ్బులతో గ్రామంలో నిరుపేద విద్యార్థిని విద్యార్థులు చదువులకు ఉపయోగిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు గండేటి వెంకటయ్య తెలిపారు. యువత మద్యపానానికి దూరంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గండేటి వెంకటయ్య, మునుకుంట్ల శివ, సోము బిక్షం, గండేటి మహేష్, బొమ్మ కంటి వెంకటయ్య, గండేటి రాజు, మునుకుంట్ల మహేష్,గండేటి బాలకృష్ణ,గండేటి బాల అంజి, బొమ్మ కంటి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కడపర్తి రోడ్డు లో నివాసం ఉంటున్న రాచకొండ భిక్షపతి గౌడ్ చిన్న కుమారుడు రాచకొండ సాయి కిరణ్ గౌడ్ ఆకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న 7 వ వార్డ్ కౌన్సిలర్ కొండ శ్రీను గౌడ్ వారి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా కీ.శే. కొండ నాగయ్య గౌడ్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ కొండ శ్రీను గౌడ్ రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్, సొసైటీ ఉపాధ్యక్షులు భూపతి వెంకట్ నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి చనగానీ రవి గౌడ్, కోశాధికారి కొండ యాదగిరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మాదగొని వెంకన్నగౌడ్, చౌగోనివెంకన్నగౌడ్, గిరగాని శంభయ్యగౌడ్, రాచకొండ జానయ్యగౌడ్, రాచకొండ రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దు

- 23న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి
- రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు స్కీం లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దని బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు కార్మికులకు అమలు చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థల) పూర్ణచంద్ర కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద బీమా,సహజ మరణం,శాశ్వత పాక్షిక అంగవైకల్యం తదితర సంక్షేమ పథకాలను భీమా కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పజెప్పాలని ఆలోచన చేస్తుందని ఇది విరమించుకోకపోతే కార్మిక వర్గ ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. వెల్ఫేర్ బోర్డులో 5500 కోట్ల రూపాయలు నిధులు ఉన్నాయని వాటిని కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ఇష్టం వచ్చినట్లుగా దుబారా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దని భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కు నిర్మాణ రంగ కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ,సల్వోజు సైదాచారి,బి వెంకటయ్య, గురువయ్య, మన్నెం శంకర్ ఎం. రామకృష్ణ, బి. రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

జనగాం జిల్లా కొడకండ్ల మండలం బయన్న వాగు రిజర్వాయర్ స్టేజి-2 నుంచి సూర్యాపేట జిల్లాకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌తో పాటు డిఈ సత్యనారాయణ, ఏఈ అమర్ కుమారులు లాంఛనంగా పూజలు జరిపి విడుదల చేశారు. ఎస్సారెస్పీ నీరు మండలంలోని వెలిశాల గ్రామం వద్ద సూర్యాపేట జిల్లాను తాకాయి. నీటి విడుదల కార్యక్రమంలో భాగంగా జనగాం జిల్లా కొడకండ్ల మండలం బయన్న వాగు రిజర్వాయర్ నుంచి సూర్యాపేట జిల్లాకు ఎస్సారెస్పీ కాలువలు మూడు విభాగాలుగా డి బి ఎం 69,70,71 కాలువల ద్వారా మొదటిసారిగా 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తూ చివరకు 1800 క్యూసెక్కుల వరకు పెంచుతూ తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలకు నీటి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ పరిపాలనలోనే ఎస్ఆర్ఎస్పి కాలువలు తొవ్వించడం జరిగిందన్నారు. ఈ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడం వల్ల సూర్యాపేట జిల్లాలో 2 లక్షల 13 వేల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. అనంతరం ఎస్సారెస్పీ నీళ్ల కోసం పరితపించిన పోరాటయోధుడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, సంకేపల్లి కొండల్ రెడ్డి,శాగంటి రాములు తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, ధరావత్ జుమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.



అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఐసీడీఎస్ ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్జాతండాలోని మూడవ తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో సిడిపిఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో మార్పులు చేస్తామని, అంగన్వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ గా మారుస్తామని, మూడవ తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యాబోధన ఉంటుందని, ప్రతి సెంటర్ కు ఒక టీచర్ ను నియమిస్తామని 2024 జులై 19న హైదరాబాదు సచివాలయంలో విద్యావేత్తలు, విశ్రాంతి అధికారులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. ఈ నిర్ణయం ఐసీడీఎస్ కు నష్టమని, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఉపాధి ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఇది నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమల్లో భాగమని, ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని జూలై 21న యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ద్వారా తెలియజేశారని గుర్తు చేశారు. ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి.సరిత, కార్యదర్శి కే.సముద్రమ్మ ఉపాధ్యక్షురాలు పాదూరి లక్ష్మి, రాజేశ్వరి,అరుణ జ్యోతి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.



పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను కనబరచాలి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట తెలంగాణ బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలను బుధవారం కలెక్టర్ హనుమంతు కే.జెండగే సందర్శించారు. సిబ్బంది,విద్యార్థినుల హాజరును కలెక్టర్ పరిశీలించారు. రిజిస్టర్లను,తరగతిగదులను పరిశీలించారు.దాదాపు గంటసేపు ఫిజిక్స్‌సైన్స్,సోషల్ సబ్జెక్టులపై విద్యార్థినులను ప్రశ్నలు అడిగారు.విద్యార్థులు ఇచ్చిన జవాబులపై అభినందించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా వచ్చే పదవ తరగతి పరీక్షలలో పదికి పది ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు.అనంతరం ఆయన విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.వసతి గృహంలో వారికి అదుపుతున్న వసతుల పట్ల అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వసతులు కల్పించాలని, పరిశుభ్రత, పారిశుధ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ప్రిన్సిపల్ కవితకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీల,ఫిజిక్స్ సబ్జెక్టు టీచర్ విద్యావతి,బయోసైన్స్ టీచర్ మాధవి,సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రెచ్చగొట్టే ధోరణి మానుకోవాలి

నవతెలంగాణ-కోదాడ రూరల్

రైతులను రెచ్చగొట్టే ధోరణితో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు వెంకటరత్నం బాబు ఘాటుగా విమర్శించారు. బుధవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డితో కలిసి నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం గ్రామం సమీపంలో గండి పడిన ప్రదేశం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు రోజుల్లో పనులు పూర్తి చేసి 21వ తారీకు వరకు రైతులకు సాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని రైతులు సంయమనం పాటించి సహకరించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలే తప్ప వరదలను కూడా రాజకీయంగా వాడుకోవడం తగదన్నారు. ఈ సందర్భంగా రేయింబవళ్ళు కష్టపడుతున్న అధికారులకు శాలువా పూలదండలతో ఎర్నేని వెంకటరత్నం బాబు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, నెమ్మది దేవమని, యాతాకుల జ్యోతి, రావెళ్ల కృష్ణారావు, విద్యాసాగర్ పార వెంకటేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్, భాస్కరరావు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మర్యాల విద్యార్థి



నవతెలంగాణ-బొమ్మలరామారం

హైదరాబాద్ జిల్లాలో ఈనెల 19,20వ తేదీల్లో జరగబోయే తెలంగాణ స్టేట్ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్యాల విద్యార్థిని ధరావత్ దీపిక ఎంపికైందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పగిడిపల్లి నిర్మలాజ్యోతి బుధవారం తెలిపారు.ఈనెల 14 న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి సౌత్‌జోన్ అథ్లెటిక్స్ మీట్‌లో 14 ఏండ్ల లోపు బాలికల ట్రయాథ్లేన్ గ్రూప్-బీ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు..రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన దీపికకు ప్రశంసాపత్రం, మెడల్‌ను ప్రధానోపాధ్యాయులు పగిడిపల్లి. నిర్మలాజ్యోతి అందజేయడంతో పాటు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం శ్రీకాంత్, స్వరూపరాణి, సిద్దులు,రాజు, ముఖిద్, రవీశ్వర్, సుజాత, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, గోపాల్, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలతో.. అప్పులమయం



- భారీగా దోచుకుంటున్న ప్రయివేటు ఆస్పత్రులు

నవతెలంగాణ-మఠంపల్లి

నెల రోజులకు పైగా జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలకు చివరకు అప్పులు, కీళ్ల నొప్పులు మిగిలాయి. కొన్ని కుటుంబాలకు లక్షకు పైనే ఖర్చు అయిందని ప్రజలు వాపోతున్నారు. జ్వరాలు రాష్ట్ర వ్యాప్తంగా వున్నాయి. హుజూర్నగర్ నియోజకవర్గంలో ప్రతి ఇంట్లో ఎవరికో ఒకరికి జ్వరం రావడం మిగతా వారందరికీ జ్వరాలు రావడంతో అల్లాడిపోయారు. ఇప్పుడిప్పుడే తగ్గు ముఖం పడుతున్నాయి. జ్వరాలకు తోడు ఇటీవల విపరీతంగా కురిసిన వర్షాలతో కాలువలు, వాగులు, వంకలు తెగి, పొంగి వేలాది ఎకరాలపంట నష్టం జరిగింది. లక్షల్లో అప్పు చేయాల్సి వచ్చిందని అంటున్నారు. గ్రామాల్లో ఆర్ఎంపీలు రెండు, మూడు రోజులు వారి ఇష్టం వచ్చినట్లు వైద్యం చేసి, చివరికి పెద్ద పెద్ద హాస్పటల్ పంపటం అక్కడ కమీషన్లు తీసుకోవడంతో ఖర్చులు పెరిగి హాస్పటల్లో 10 రూపాయలు ఉన్న మందును వంద రూపాయలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని ప్రజలు ఆయన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కుటుంబాలవారికి రెండు లక్షల పైన ఖర్చయినట్టు పలువురు చెప్తున్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో, గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విరివిగా డాక్టర్లను అందుబాటులో ఉంచినట్లయితే ఈదుస్థితి ఏర్పడేది కాదని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా రానున్న కాలంలో విష జ్వరాలు,ఇతర జబ్బులకు ప్రభుత్వ నుండి పూర్తిగా ప్రజలకు అవసరమైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

బీఆర్‌టీయూ నుండి సీఐటీయూలో చేరిన వీవోఏలు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



నల్గొండ మండలంలోని సంఘ బంధ సహాయకులు బీఆర్‌టీయూ సంఘం నుండి తెలంగాణ ఐకెపి వివోఏల సంఘం (సిఐటియు) లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ సమక్షంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయం మహిళా సమాఖ్య సంఘమిత్ర భవన్ దగ్గర మండలంలో ఉన్న మొత్తం 34 మంది వీవోఏ లు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం నికరంగా పోరాడే సంఘంలో చేరడం ఆనందంగా ఉందని అన్నారు. విడివిడిగా ఉన్న మమ్మలను ఏకం చేసి వివోఏలకు సంఘాలు ఏర్పాటు చేసి వేతనాలు ఇతర హక్కుల కోసం పోరాడిన ఏకైక సంఘం సీఐటీయూ అన్నారు. తిరిగి మాతృ సంస్థలో చేరిన మేము మా హక్కుల రక్షణ కోసం పోరాడుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెంటనే 10000 వేతనం నిర్ణయించాలని పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.సీఐటీయూలో చేరిన వారిలో బి ఆర్ టి కాసర్ల సువర్ణ, జిల్లపెళ్లి మంగ, జె. కవిత, పున్నం సంతోష , ఎల్లబోయిన పార్వతమ్మ గోపగోని రాణి, కాసాని శైలజ, ఓర్సు పద్మ, అలివేలు, పి. సంధ్య కుందనపల్లి కవిత, కళ్యాణి సంధ్య బోగరి పుష్ప, కోటేశ్వరి , బాకీ శైలజ తదితరులు ఉన్నారు.

ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

- వరదసాయం అందించాలంటూ బీజేపీ కిసాన్‌మోర్చ, రైతుల డిమాండ్

నవతెలంగాణ-కోదాడ టౌన్

వరదలు వచ్చి 17 రోజులు గడుస్తున్నా. ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సాయం అందలేదంటూ కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు బీజేపీ కిసాన్ మోర్చ నాయకులు, మరియు రైతులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కనగాల నారాయణ మాట్లాడుతూ.. ఎడమ కాలువ కింద ఉన్న పంట పొలాలు నీరు లేక, 50 వేల ఎకరాలు ఎండిపోతున్నాయని, దీనికి కారణం సాగర్ ఎడమ కాలువ గండి పూడ్చకుండ ఉండడంమే అని అన్నారు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ లో వరదలతో బుడమేరు పొంగిపొర్లి గండ్లు పడితే, మూడు రోజుల్లో అక్కడి అధికార యంత్రాంగం గండ్లు పూడ్చారని, కానీ తెలంగాణలో మాత్రం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో కోదాడ ఆర్డీవో కార్యాలయం ఎదుట, బీజేపీ నాయకులు ధర్నా చేపట్టి. అనంతరం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు చిట్టయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బొలిశెట్టి కృష్ణయ్య, అక్కిరాజు యశ్వంత్, వంగవీటి శ్రీనివాసరావు, రామారావు, శ్రీనివాసరావు, వెంకటేష్ రెడ్డి కృష్ణ ప్రసాద్, రాధ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ప్రయివేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ కార్మికులకు ప్రత్యేకసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రయివేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరికప్పల హనుమంతు డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికుని కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, అర్హత కలిగిన ప్రతి ఎలక్ట్రికల్ కార్మికునికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లును మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం యూనియన్ అధ్యక్షులు గుండా నాగయ్య, జనరల్ సెక్రటరీ బొజ్జ జానీ, కోశాధికారి ఎండి. జహీర్, ముఖ్య నాయకులు రాచకొండ చంద్రశేఖర్, గోలి వెంకన్న, తండు పరశురాం, కుకుడాల సత్తిరెడ్డి, షేక్ షబ్బీర్, బుర్రి రవీందర్ షేక్ అభి, సయ్యద్, అఖిల్, కాజా సలిముద్దీన్, సముద్రాల శంకర్, పైల్ల వెంకన్న, ఎండి. అఫ్రోజ్ షేక్, నదిమ్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీం లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దని, ప్రభుత్వమే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలనుఅందజేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షులు పోలే సత్యనారాయణ, మండల అధ్యక్షులు గాదే యాదయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్య ఈ నాలుగు సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవాలని చూస్తుందని, వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. . ప్రతీ కార్మికుడికి పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ప్రమాద మరణానికి 10 లక్షల రూపాయలు సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు దహన సంస్కారాలకు ప్రసూతి కానుక పెళ్లి కానుకలను లక్ష రూపాయలకు పెంచాలని ఈ నెల 23వ తేదీన చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ ఆఫీస్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గ్రామ అధ్యక్షులు నారా బోయిన సత్యనారాయణ, యాదగిరి, గాదె రవి,గోసుకొండ వెంకన్న, నారబోయిన ఎల్లయ్య, మేడి శాంతి కుమార్, బుర్ర యాదయ్య, నరసింహ, బచ్చయ్య రవి, వర్కాల మల్లయ్య, గాదే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన నారబోయిన రవి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత పనులపై బెంగళూరుకు వచ్చిన సందర్భంగా మునుగోడు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నార బోయిన రవి ముదిరాజ్ , మునుగోడు మాజీ జెడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి ప్రత్యేక ఆహ్వానం మేరకు బుధవారం మొదటిసారిగా తమ నివాసానికి వచ్చారు. తమ సహచర మిత్రులతో కలిసి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు .

విద్యుద్ఘాతంతో రైతుకు గాయాలు

నవతెలంగాణ-మోతె

విద్యుద్ఘాతంతో రైతుకు గాయాలైన ఘటన మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రావి పహాడ్ గ్రామానికి చెందిన కోడి సైదులు స్థానిక ఏఎల్ఎం ప్రసాద్ ట్రాన్స్‌ఫార్మర్ మీద ఫీజు వేయడానికి అధికారి ఎల్సొ ఇవ్వమని అడిగినట్లు తెలిపారు. కరెంటు ట్రాన్స్‌ఫార్మర్ గద్దె మీద ఉండటంతో విద్యుత్ పరిశీలిస్తుండగా రైతు షాకుకు గురై కింద పడటంతో పాలైనట్లు తెలిపారు. ప్రమాద స్థితిలో ఉన్న రైతును ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అపస్మారిక స్థితిలో ఉన్న రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తుల కోరుతున్నారు.

ప్రారంభమైన మండల స్థాయి పాఠశాల క్రీడోత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

మండలస్థాయి పాఠశాల క్రీడోత్సవాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏపూరు ఆవరణలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొనగా ఘనంగా ప్రారంభం అయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడలను ఎస్ఐ మండల విద్యాధికారి మండల నోడల్ అధికారుల చేతుల మీదుగా క్రీడలు ఘనంగా ప్రారంభం చేయడం జరిగింది. దీనిలో మండలంలోని దాదాపు అన్ని ఉన్నత పాఠశాలల నుండి సీనియర్ విభాగంలో కబడ్డీ, వాలీబాల్, కోకో, విభాగాల్లో క్రీడలు జరుగుతున్నాయి. గురువారం జూనియర్ విభాగంలో క్రీడలు జరగనున్నాయి. ప్రధానోపాధ్యాయులు ఎండి బాస్ సీతా ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడలకు కన్వీనర్‌గా లింగాల రవి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ధారాసింగ్, ఎస్సై సైదులు, మండల నోడల్ అధికారి మురళి కృష్ణ, పాఠశాల చైర్మన్ గంగ వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉప్పల మనస్వినికి ప్రత్యేక బహుమతి

నవతెలంగాణ-రాజపేట

దేశ భవిష్యత్ తరగతి గదుల్లో రూపుదిద్దుకొని ఉందని, ఉపాధ్యాయ చేతుల్లో ఉందని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ దశరథగౌడ్, కౌసల్యలు అన్నారు. రాజాపేట మండల కేంద్రంలోని మాంటిస్సోరి హైస్కూల్ ఇంగ్లీష్ మీడియంలో మంగళవారం సాయంత్రం విద్యార్థులు ఉపాధ్యాయులుగా, వివిధ హోదాలలో వ్యవహరిస్తూ స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్న అనంతరం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.విద్యాశాఖ మంత్రిగా హోదాకు తగ్గట్లుగా ఉప్పల మనస్విని వ్యవహరించడం పట్ల పలువురి ప్రశంసలు పొందారు. ఉపాధ్యాయులు సిద్దులు, నగేష్, బిబిన్, రాజేశ్వరి, రంజన, విజయలక్ష్మిలు పర్యవేక్షణ నిర్వ హించారు.పాఠశాల హెచ్ఎం లలితా దేవి వివరాలు చెప్పారు విద్యాశాఖ మంత్రిగా ఉప్పల మనస్విని, కలెక్టర్ గా జి.దుర్గా ప్రణీత్, డిప్యూటీ కలెక్టర్‌గా ఎస్.యశ్వంత్, డీఈవోగా ఈ. తేజ, ఎంఈఓ గా ఎండీ. జాహిద్, తహసీల్దార్‌గా సీహెచ్.జెస్సీ, వైస్ ప్రిన్సిపాల్‌గా సిహెచ్ ఊర్మిల, పాఠశాల కరస్పాండెంట్ గా చలివేదుల శ్రీహర్ష చక్కగా వ్యవహరించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి కరస్పాండెంట్ దశరథగౌడ్ అభినందించి ప్రోత్సహించారు.



రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖర్ని వెల్లడించండి

నవతెలంగాణ-నకిరేకల్



రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ తమ వైఖరిని స్పష్టంగా వెల్లడిం చాలని మాజీ మంత్రి డాక్టర్ విజయరామారావు డిమాండ్ చేశారు. బుధవారం నకిరేకల్ పట్టణంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో రిజర్వేషన్లకు వ్యతిరేకమని ప్రకటించారని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిజర్వేషన్లపై స్పష్టం చేయాలన్నారు. కేసీఆర్ తలదన్నే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత విస్మరించిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, జిల్లా నాయకులు మండల వెంకన్న, నకిరేకంటి మొగులయ్య, గర్రె మురళీమోహన్, యానాల శ్రీనివాసరెడ్డి, చినేని జానీ, చనగాని రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషితోనే మెడికల్ కాలేజీకి అనుమతులు



నవతెలంగాణ-ఆలేరు టౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషి వల్లే యాదాద్రి మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతులు వచ్చాయని కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ అన్నారు.బుధవారం యాదాద్రి మెడికల్ కాలేజీలో అనుమతులు ఇవ్వడానికి కృషి చేసిన ఆలేరు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువతో ఘనంగా సన్మానించారు.యాదాద్రి మెడికల్ కాలేజీలో ఈ అకాడమిక్ సంవత్సరంలో 50మంది విద్యార్థులతో ప్రారంభం కాబోతోందన్నారు.ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్‌కు ప్రత్యేక ఆదేశాలు జారీచేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారన్నారు.రు. యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్‌లో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్ తో కలసి ఇటీవల ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి, ఓబీసీ పట్టణ విభాగం ప్రెసిడెంట్ పొరల్ల సతీష్‌కుమార్, మన్నె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఆర్డీఓ శేఖర్‌రెడ్డి లబ్దిదారులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ, మండలపరిధిలో మొత్తం 47 మంది లబ్ది దారులకు చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఎమ్‌డి. బాబాషరీఫ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, లబ్దిదారులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-చింతపల్లి



నూతనంగా వచ్చిన మండల తహసీల్దార్ కే.రమాకాంత్ శర్మను బుధవారం మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కురుమేటి వెంకటరమణ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఆయన్ను ఘనంగా సన్మానించారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్



తెలంగాణ రాష్ట్రంలోని మత్స్య కార్మికులకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శీలం శ్రీను డిమాండ్ చేశారు. ఈనెల 25న ఇబ్రహీంపట్నంలో జరిగే మత్స్యకారుల సదస్సు పోస్టర్లను బుధవారం ఆయన విడుదల చేసి మాట్లాడారు. చెరువులు, కుంటలను, కబ్జాలు, కాలుష్యం నుండి కాపాడాలని కోరారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ సదస్సులో మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పోసనబోయినహుస్సేన్, శీలం వెంకన్న, చింతకాయల పర్వతాలు, ఇంటి తిరపయ్య, చింతకాయల యశోద ,పంగకృష్ణ, పంగ వెంకటి, చింతకాయలగురవమ్మ, అమరబోయిన జానకి రాములు పాల్గొన్నారు.

నేడు ముగియనున్న పుస్తక ప్రదర్శన

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

పట్టణంలోని అమరవీరుల భవనంలో ఈనెల 5న ఏర్పాటుచేసిన నవతెలంగాణ పుస్తక ప్రదర్శన గురువారం ముగియనుంది. గత 12 రోజులుగా నిర్వహిస్తున్న ఈ పుస్తక ప్రదర్శనలో స్థానికులు భారీగా తరలివచ్చి వివిధ రకాల పుస్తకాలను కొనుగోలు చేశారు. బహిరంగ మార్కెట్‌లో సైతం లభించని అనేక రకాల పుస్తకాలు ఇక్కడ లభించడంతో కొనుగోలు చేసేందుకు విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యావంతులు, మేధావులు సైతం ఈ పుస్తక ప్రదర్శనను సందర్శించారు. కాగా గురువారంతో ప్రదర్శన ముగుస్తున్నందున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

- పార్టీ కార్యాలయం కూల్చివేతకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్
- కోర్టు తీర్పుతో నాయకుల ఆందోళన

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



బిఆర్ఎస్ పార్టీ నేతలకు బిగ్ షాక్ తగిలింది. నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చి వేయాలని హైకోర్టు బుధవారం ఆదేశించింది. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నల్లగొండ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ స్థలంలో పార్టీ కార్యాలయాన్ని కట్టింది. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ స్థలంలో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని కూల్చివేయాలని మంత్రి కోమటిరెడ్డి ప్రయత్నిస్తూ ఉండగా.. నల్లగొండ బిఆర్ఎస్ నేతలు మాత్రం అనుమతుల కోసం మున్సిపల్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నామని, అయినా మునిసిపల్ అధికారులు అనుమతులు ఇవ్వలేదని అవసరమైతే ఎల్ ఆర్ ఎస్ ప్రకారం ఎంతైనా బిల్లును కట్టడానికి సిద్ధంగా ఉన్నామని ఇన్ని రోజులు చెప్పుకుంటూ వచ్చారు. అనుమతులు లేని భవనాన్ని కూల్చివేయమని ప్రజాదర్బార్ లో వందల మంది సమక్షంలో మంత్రి కోమటిరెడ్డి జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. దీనిపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్న పరిస్థితులలో బిఆర్ఎస్ భవనాన్ని కాపాడుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. వాదోపవాదాలు విన్న హైకోర్టు.. భవనాన్ని నిర్మించే అప్పుడు అనుమతులు తీసుకోవాలి. కానీ నిర్మించాక ఎలా తీసుకుంటారని ప్రశ్నించింది. ఇది సమంజసం కాదని తీర్పును వెల్లడిస్తూ 15 రోజులలోగా బిల్డింగును కూల్చివేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశిస్తూ బీఆర్ఎస్ నాయకులు లక్ష రూపాయలు కూడా కట్టాలని తీర్పులో ఆదేశించింది.

కూల్చివేతకు రంగం సిద్ధం...

బిఆర్ఎస్ బిల్డింగును నేలమట్టం చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఆత్మ రక్షణ కోసం బిఆర్ఎస్ నేతలు హై కోర్ట్ ను ఆశ్రయించి బోల్తా పడ్డారు. కోర్టు తీర్పు వారికి వ్యతిరేకంగా రావడంతో బిఆర్ఎస్ నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే లోగా అధికార కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నేలమట్టం చేసే అవకాశమే ఎక్కువగా ఉన్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పరిస్థితులలో బిఆర్ఎస్ నేతలు హై కోర్ట్ ఆర్డర్ తీసుకొని సుప్రీంకోర్టుకు ఆశ్రయించే లోపే ఈ భవనాన్ని కూల్చి వేస్తున్నట్లు విస్తృతమైన ప్రచారం జరుగుతుంది.

కోర్టు ఆదేశాలను గౌరవిస్తాం...

కంచర్ల భూపాల్ రెడ్డి

జిల్లా కేంద్రంలో నిర్మించిన ఏ పార్టీ కార్యాలయాలకు కూడా అనుమతులు లేవని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు. హైకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.రాజకీయ కక్షతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. తమ పిటీషన్ ను కోర్టు సస్పెండ్ చేసిందని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తామని, న్యాయం కోసం మరోసారి కోర్టును ఆశ్రయిస్తామని, అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళతామని తెలిపారు.

ప్రతి ఇంటిని సర్వే చేయాలి

- పక్కాగా ఓటర్ జాబితా రూపొందించాలి
- రాష్ట్ర ప్రధాని ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



ప్రతి ఇంటిని సర్వే చేయాలని, పక్కాగా పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నిల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు ఆయన జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి బెన్షాలోమ్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు అయిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిటర్నింగ్ ఆఫీసర్లు అయిన తహశీలుదార్లతో ఇంటింటి సర్వే ద్వారా చేపడుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని మండలాల వారిగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్లకు ఇంటింటి సర్వే, ఓటరు జాబితా సవరణపై, యాప్ వినియోగంపై, ఫామ్ 6,7,8 నిర్వహణ పట్ల తగిన శిక్షణ అందించాలని, సంబంధిత రిజిష్టర్లను పక్కాగా నిర్వహించేలా చూడాలని, ఎ.ఆర్.ఓ లు, ఎ.ఇ.ఆర్.ఓ లు ప్రతి పోలింగ్ స్టేషన్ ను నిర్ణీత సమయంలో తనిఖీ చేయాలని సూచించారు. ఇంటింటి సర్వేకు ఇప్పుడు మంచి అవకాశం, వెసులుబాటు ఉందని, సర్వేలో కుటుంబాల వివరాలు, అడ్రస్సులు సరిగా పరిశీలించాలని, ఫోటోలు, అడ్రసులను, తప్పులున్న చోట సరిచేయాలని తెలిపారు. దెబ్బతిన్న పోలింగ్ కేంద్రాల స్థానంలో కొత్త పోలింగ్ కేంద్రాలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలను పాటించాలని, కుటుంబ సభ్యుల నుండి మరణ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. బూత్ లెవల్ అసిస్టెంట్లను నియమించేలా రాజకీయ పార్టీలకు లేఖలు వ్రాయాలని, డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితాలను వారికి ఇవ్వాలని తెలిపారు. అలాగే మార్కుడు ఎలక్టోరల్ జాబితాను, దివ్యాంగులు, ఓల్డ్ ఏజ్ ఓటర్ల పరిశీలన జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. క్రమం తప్పకుండా ఇవిఎం గోదాములను, రిజిష్టర్ల నిర్వహణను తనిఖీ చేయాలని తెలియచేశారు. బూత్ లెవల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించాలని, ఓటర్ల వివరాలను పరిశీలించాలని, మార్పులు చేర్పులపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేస్తూ తేదీ. 01-01-2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరిని ముందస్తుగానే గుర్తించి ఓటరు నమోదు చేపట్టాలని తెలిపారు. అనంతరం భువనగిరి పట్టణంలోని మాస్కుంట 52 నెంబర్ పోలింగ్ కేంద్రాన్ని, రాయగిరి 49, 50 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పరిశీలించారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిపై సమీక్ష

ఎస్సీ ఎస్సీ అట్రాసిటీ కేసుల పురోగతిపై కలెక్టర్ హనుమంత్ కే.జెండగే సమీక్ష నిర్వహించారు. బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఎ అధ్యక్షత వహించి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిని సమీక్షించి, పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్‌రెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్లు రవికిరణ్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, మధుసూదన్‌రెడ్డి, సంబంధిత కమిటీ అధికార, అనధికార సభ్యులు పాల్గొన్నారు.

మహిళా భద్రతకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయి : ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో మహిళా, విద్యార్థినుల రక్షణలో షీటీమ్స్ పోలీస్ సిబ్బంది పని చేస్తున్నాయని, వేదింపులకు గురవుతున్న మహిళలు, విద్యార్థినులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, అవసరాన్ని బట్టి పిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రద్దీ ప్రాంతాలు, కళాశాలలు, బస్టాండ్ ప్రాంతాల్లో షీ టీమ్స్ సంచరిస్తూ వేదింపులకు పాల్పడుతున్న ఆకతాయిలను గుర్తించి స్పాట్‌లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం, కేసు నమోదు చేయడం జరుగుతున్నదని తెలిపారు. కోదాడ సబ్ డివిజన్ పరిధిలో గత నెలలో షీ టీమ్స్ కార్యాలయం ప్రారంభించి మహిళ, విద్యార్థినుల రక్షణలో పటిష్టంగా పని చేస్తున్నారని తెలిపారు. కోదాడ డివిజన్ పరిధిలో 15 రోజులుగా 23 కౌన్సిలింగ్‌లు, 15 అవగాహన కార్యక్రమాలు, 25 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత నెల రోజులుగా జిల్లాలో షీ టీమ్స్ అధ్వర్యంలో 42 మందికి కౌన్సెలింగ్‌లు, 28 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. 13 పిర్యాదులు స్వీకరించారని, ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని 45 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వేధింపులపై హెల్ప్‌లైన్ నంబర్ 8712686056 ద్వారా పిర్యాదు చేయవచ్చన్నారు.

ఎల్ఐసీ ఏజెంట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

ఎల్ఐసి బ్రాంచ్ -2 లో ఏజెంట్ ఎండి హుస్సేన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా తోటి ఎల్ఐసి ఏజెంట్లు వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. చనిపోయి హుస్సేన్ కుటుంబానికి ఏజెంట్ల ఆర్గనలియాఫీ నుండి కొంతమంది ఏజెంట్ల సహకారంతో ఈరోజు వారి కుటుంబానికి11, 000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కన్వీనర్ గోసుకొండ మురళి, బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు గందు వెంకట్ గౌడ్, రామస్వామి, వెంకటేశ్వర్లు, అదేవిధంగా నర్సింగరావు, అంజయ్య, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పోషణ అభియాన్ పై అవగాహన

నవతెలంగాణ- మాడుగులపల్లి

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో గల పాములపాడు ఉన్నత పాఠశాల నందు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సూపర్వైజర్స్ నాగమణి,రజిని విచ్చేసి మాట్లాడుతూ పోషకాహారము గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు పిల్లలు చిరుధాన్యాలు ఆకుకూరలు మిల్లెట్స్ పండ్లు పప్పులు నువ్వులు బెల్లం పాలు గుడ్లు నిత్యం ఆహారంలో తీసుకోవాలని కోరారు.కిశోర బాలికలకు బాల్యవివాహాలు చేయరాదని 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అనంతరం కోయల్ పాడు గ్రామంలో అక్షరాభ్యాసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నంద్యాల లక్ష్మారెడ్డి,ఎం సతీష్,శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు,లలిత,లక్ష్మి, జయమ్మ,ఆశ వర్కర్లు అనిత,సునీత ఆయాలు తల్లులు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన

నవతెలంగాణ- చిట్యాల

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని 8,9,10 వ తరగతి విద్యార్థులకు వైఆర్‌జీకేఆర్ లింక్ వర్కర్స్ స్కీం నుండి ఆ సంస్థ లింక్ వర్కర్లు ప్రియాంక, బాల జ్యోతి లు ఎయిడ్స్ వ్యాధి పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు జి.మాధవి,ఉపాధ్యాయులు , బోధనేతర సిబ్బంది , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



చూడరా బిడ్డా... రూ.150కోట్ల నిధులు తెచ్చా..

- మిర్యాలగూడ అభివృద్ధి ఏందో చూపిస్తా
- భాస్కర్‌రావుపై బీఎల్ఆర్ ఘాటు వ్యాఖ్యలు
- సమన్వయంతో కార్యకర్తలు ముందుకెళ్లాలి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

20 రోజుల క్రితం ఓ మాజీ ప్రజా ప్రతినిధితనను అవహేళన చేస్తూ మాట్లాడారని, లక్ష రూపాయల నిధులు తేనోడు ఎమ్మెల్యే అయ్యాడని ఆరోపణలు చేశారని, ఇప్పుడు చూడరా బిడ్డా... రూ.150కోట్లు తెచ్చానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బుధవారం హై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ శంకుస్థాపన సభలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. నేను తెచ్చిన పనులకు కొబ్బరికాయలుకొట్టి ప్రారంభిస్తున్నారని ఆ వ్యక్తి చెప్పారని, సంవత్సరం కాలంలోనే మిర్యాలగూడను అభివృద్ధి చేసి తన సత్తా చూపిస్తానని ఉద్వేగభరితంగా మాట్లాడారు. అరేయ్...అరేయ్ అంటూ భాస్కర్‌రావును ఉద్దేశించి పలుమార్లు ప్రస్తావిస్తుండగా అక్కడికి వచ్చిన జనం ఈలలతో, చప్పట్లతో ఉత్తేజపరిచారు. కాంగ్రెస్ నాయకుల్లో మనస్పర్థాలు ఉంటే మానుకోవాలని, కలిసిమెలిసి ఉండిపార్టీ అభివృద్ధితోపాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు.పార్టీ విషయాలను ప్రత్యర్థి పార్టీలకు చేరవేసినా, తమ పార్టీ పట్ల అవహేళనగా మాట్లాడినా పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాజీ ప్రజాప్రతినిధిపై ఘాటైన విమర్శ చేయడంతో నియోజకవర్గ వ్యాప్తంగా చర్చకు దారితీసింది.

తల్లిదండ్రుల చేతిలోనే పిల్లల భవిష్యత్తు

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి



పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతిలోనే ఆధారపడి ఉందని కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు నాయక్ అన్నారు. బుధవారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడి నుంచి పిల్లలు ఇంటికి రాగానే తల్లిదండ్రులు పిల్లలు ఇంటి వద్ద చదువుకునే విధంగా, హెూం వర్క్ చేసే విధంగా చూడాలని తమ పనుల కోసం పిల్లలను ఇంటి వద్ద ఉంచుకోకుండా ప్రతిరోజు బడికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, బాలాజీ ,గణేష్, సుధాకర్, శోభారాణి, అనురాధ, స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతికార్యకర్తకూ సముచితస్థానం కల్పిస్తాం

- టీపీసీసీ అధ్యక్షునికి ఘనస్వాగతం

నవతెలంగాణ-భువనగిరి



కాంగ్రెస్ బలోపేతం, గెలుపుకోసం పని చేస్తున్న ప్రతికార్యకర్తకూ సముచితస్థానం కల్పిస్తామని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మమహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. వరంగల్ జిల్లా పర్యటనకు వెళ్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను భువనగిరి పట్టణ బైపాస్ రోడ్డు న్యూ వివేర హోటల్ దగ్గర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.శాలువాలతో సత్కరించి మెమొంటో బహూకరించారు. ఈసందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో పనిచేస్తున్న ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో సరైన సముచిత స్థానాలు కల్పిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించడం కోసం నాయకులు అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తామన్నారు. గ్రామ,మండల, జిల్లా, మున్సిపల్ కార్పొరేషన్‌లలో కాంగ్రెస్‌ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 10 లక్షల వరకు పెంచడం ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం వంటింటి ఇంటి గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందించమన్నారు. రానున్న నెలలో రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను రూ.5లక్షల వ్యయంతో కట్టించడం జరుగుతుందన్నారు. అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.ఈ పథకాలను ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ పట్టణ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ దర్గాయి హరిప్రసాద్, మంగ ప్రవీణ్, ఏడుమేకల మహేష్, పలేర్ల యాదగిరి, సామల రవీందర్, ఆంజనేయ స్వామి, ఉపేందర్, నాకోటి రాము, హరీష్ మధు పాల్గొన్నారు.



జాతీయస్థాయి మాథ్స్ ఒలంపియాడ్‌లో జయ విద్యార్థుల హవా

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జయ పాఠశాల కు చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించిన ఏ ఎంటిఐ గణిత ఒలంపియాడ్ లో మొదటి లెవెల్ లో ఉత్తమ ప్రతిభను కనపరిచి రెండవ లెవెల్ కు అర్హత సాధించి హవా కొనసాగిస్తున్నారు అని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ బుధవారం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ , డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ , ప్రదానోపాధ్యాయులు చిలువేరు వేణు ర్యాంకర్లను అభినందిస్తూ, జయ ఐఐటి ఒలంపియాడ్ ప్రోగ్రామ్ ద్వారానే ఈ ర్యాంకులు సాధించగలిగామని తెలిపారు. అసోసియేషన్ ఫర్ మ్యాథమెటిక్స్ టీచర్స్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయిలో నిర్వహించిన గణిత ఒలంపియాడ్ లో 29 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కు అర్హత సాధించారు. ఏఎంటిఐ లో ప్రైమరీ లెవెల్ నుండి-6, సబ్ జూనియర్ లెవెల్ నుండి-13, జూనియర్ లెవెల్ నుండి-10 మంది అర్హత సాధించారు. ఈ విద్యార్థులు రెండవ లెవల్లో కూడా ఉత్తమ ప్రతిభను కనపరుచుటకు తమ ఉపాధ్యాయ బృందం ఎంతగానో కృషి చేస్తుందని, తమకు సహాయసహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులకు , శ్రేయోభిలాషులకు పాఠశాల కరస్పాండెంట్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గైనకాలజిస్ట్ పోస్టులను భర్తీ చేయాలని వినతి

నవతెలంగాణ-హుజూర్ నగర్



హుజూర్ నగర్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న నాలుగు గైనకాలజిస్ట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఓయూ జేఏసీ నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలంకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ ఆస్పత్రికి ప్రతినిత్యం పరిసర మండలాల నుండి వివిధ జబ్బులతో అనేకమంది రోగులు వస్తారన్నారు పూర్తిస్థాయిలో డాక్టర్లు లేకపోవడంతో సరి అయిన వైద్యం అందడం లేదన్నారు ప్రస్తుతం ముగ్గురు గైనకాలజిస్టు మాత్రమే ఉండటంతో వీరు 24 గంటలు డ్యూటీలో ఉండటం వలన ఆసుపత్రిలో బాలింతలకు గర్భిణీలకు సరైన వైద్య సేవలు అందడం లేదన్నారు ప్రభుత్వం ఆలస్యం చేయకుండా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బాదే నరసయ్య హైకోర్టు అడ్వకేట్ బాలాజీ నాయక్ శంకరయ్య పాల్గొన్నారు.

సంజీవ్ కుమార్ కుటుంబానికి ఉద్యోగుల చేయూత

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ఉపాధి హామీ చట్టం టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగుల సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్ కుమార్ కుటుంబానికి ఉద్యోగులంతా అండగా నిలిచి చేయూతనందించారు. రెండు నెలల క్రితం నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన సంజీవ్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. రాష్ట్ర వ్యాప్తంగా టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగులంతా మృతి చెందిన సంజీవ్ కుమార్ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఉద్యోగులంతా కలిసి తమ వేతనం ద్వారా మొత్తం రూ.5 లక్షల వసూలు చేశారు. బుధవారం హైదరాబాదులో రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చేతుల మీదుగా సంజీవ్ కుమార్ కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ కుమారునికి ఎంప్లాయిమెంట్ గురించి మాట్లాడడంతో పాటు పేస్కేల్ అంశాన్ని ఉద్యోగులంతా మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి వెంటనే స్పందించి ఈనెల 21న సెక్రటేరియట్ లో కలవాలని సూచించారు. పే స్కేల్ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.అనారోగ్యంతో మృతి చెందిన సంజీవ్ కుమార్ కుటుంబానికి ఉద్యోగులంతా కలిసి అండగా నిలిచి రూ. 5 లక్షలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మాజీ అధ్యక్షులు ఏడుదొడ్ల వెంకటరామ్ రెడ్డి, టీజీవో మాజీ అధ్యక్షులు గోన మోహన్ రావు, ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లింగయ్య, కో- చైర్మెన్ అంజి రెడ్డి, విజయకుమార్ , వెంకటరామిరెడ్డి నరసింహ చారి ,శ్రీనివాసరావు, జగన్, కృష్ణ రేణుక, అన్ని జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT : BHONGIR
OS.NO. 189 OF 2024

Between:
Hebri Gopalakrishna Nayak & Others .....*Plaintiffs*
AND
To whom so ever it may be concern & others .....*Defendants*

NOTICE

Take notice that the above named plaintiffs have filed the suit for Declaration of legal heirs on the file of the Hou'ble plr. Junior Civil Judge, Bhongir. against you and another defendant vide plot no 1501 (Residential Zone) in survey no. 434 admeasuring 250 sq yards equivalent to 204 sq meters, situated at Bibinagar Village & Mandal, Yadadri Bhongir Dist. and same is stands posted to 01-10-2024 at 10:30 AM, for any objections raised to any persons to appearance before the said court either in person or through an advocate failing which the case will be heard and determind ex-party.

(By order of the Court)
Surakanti Janga Reddy (M.A LL.B.)
Advocate, Bhongir
Cell: 9030697181

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT : BHONGIR
OS.NO. 174 OF 2024

Between:
Boyapati Krishna & Others .....*Plaintiffs*
AND
To whom so ever it may be concern & others .....*Defendants*

NOTICE

Take notice that the above named plaintiffs have filed the suit for Declaration of legal heirs on the file of Principal Junior Civil Judge, Bhongir. against you and another defendant vide open plot no 1222 (Residential Zone) admeasuring 250 sq yards sy. no 434 situated at Bibinagar Vill & Mandal, Yadadri Bhongir Dist. and same is stands posted to 24-09-2024 at 10:30 AM and any objections raised to any persons to appearance before the said court either in person or through an advocate failing which the case will be heard and determind ex-party.

(By order of the Court)
Surakanti Janga Reddy (M.A LL.B.)
Advocate, Bhongir
Cell: 9030697181

IN THE COURT OF THE CHAIRMAN M.A.C.T- CUM-V ADDL, DISTRICT JUDGE : AT MIRYALAGUDA
M.V.O.P. NO.35 OF 2023

Between:
Daida Venkataiah @ Venkanna & Others .....Petitioner
AND
Mudigonda Srinu & Others ..... Respondents

To
Dokuri Srisailam S/o Lingaiah, Aged: Major, Occ: Business R/o H.No. 7-176/B, Bangarugadda locality, Miryalaguda town and Mandal, Nalgonda District.(R-2)

The above-named petitioners filed the above op against you for claiming compensation. The summons sent to your address through court is being returned as un-served. The above matter is stood posted to 26-09-2024 for your appearance. Therefore, you are hereby inforned to appear either personally or through your duly appointed advocate in the above court at 10.30 a.m., on the said date, by treating this notice as summon. If you failed to appear on the said date, the said matter will be decided in your absence by the said court.

(WITH THE PERMISSION OF THE COURT)
A.Narendar Reddy,
Advocate,
Vidyanagar, Miryalaguda.
Cell No. 9989896830

IN THE COURT OF THE CHAIRMAN M.A.C.T- CUM-V ADDL, DISTRICT JUDGE : AT MIRYALAGUDA
M.V.O.P. NO.34 OF 2023

Between:
Daida Venkataiah @ Venkanna & Others .....Petitioner
AND
Mudigonda Srinu & Others ..... Respondents

To
Dokuri Srisailam S/o Lingaiah, Aged: Major, Occ: Business R/o H.No. 7-176/B, Bangarugadda locality, Miryalaguda town and Mandal, Nalgonda District.(R-2)

The above-named petitioners filed the above op against you for claiming compensation. The summons sent to your address through court is being returned as unserved. The above matter is stood posted to 26-09-2024 for your appearance. Therefore, you are hereby inforned to appear either personally or through your duly appointed advocate in the above court at 10.30 a.m., on the said date, by treating this notice as summon. If you failed to appear on the said date, the said matter will be decided in your absence by the said court.

(WITH THE PERMISSION OF THE COURT)
A.Narendar Reddy,
Advocate,
Vidyanagar, Miryalaguda.
Cell No. 9989896830

IN THE COURT OF THE 1st ADDL. JUNIOR CIVIL JUDGE : AT MIRYALAGUDA
I.A. NO.98 OF 2024
IN
O.S.NO.188 OF 2021

Between:
Basha Shaik, ...Petitioner/Plaintiff
AND
Smt. Nasreen, ...Respondent/ Defendant

To
Defendants
Smt. Nasreen, W/o. Basha shaik, D/o. Shaik Chand, Age: 44 yeas, Occ: House wife, R/o. H.No. 18-1360, Near Kakatiya High School, Ashok Nagar, Miryalaguda town and mandal, Nalgonda District.
...Defendants/ Respondents

Take notice that the Plaintiff filed the above suit for the relief of declaration of divorce against the Respondent/ Defendant and the said case is posted on 27-09-2024, for your appearance in the above case. Hence, you are here by directed to appear in persons or through advocate before the Hon'ble Court at Nalgonda on 27-09-2024 at 10-00 A.M., without fail, if you failed to appear before the Hon'ble Court which the matter will be decided against You as per Law.

(BY ORDER OF THE COURT)
MD. RAZIUDDIN,
Advocate,
Nalgonda.
Cell No. 9989139737.

విద్యుద్ఘాతంతో గేదె మృత్యువాత

నవతెలంగాణ- పెద్దవూర

విద్యుత్ షాక్‌తో గేదె మృతిచెందిన సంఘటన పెద్దవూర మండలం లో బుధవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల లోని కుంకుడు చెట్టు పంచాయతీ పరిధిలో ని బోనూతల గ్రామానికి చెందిన పగడాల సైదయ్య గేదే తన వ్యవసాయం పొలం పక్కన మేసుకుంటూ వెలుతుంది.ఇంత లోనే ట్రాన్స్ ఫార్మర్ కు సప్లై అయ్యే కరెంటు తీగ తెగి గేదే మీద పడడం తో గేదే అక్కడి కక్కడే మృతి చెందినది.ఈ విషయం పక్కన వున్న రైతులు బాధితునికి సమాచారం అందించిగా బాధితుడు సైదయ్య పరుగు పరుగున తన పొలంలోకి వెళ్లి చూడగా గేదే కరెంటు వైరు తెగి మీదపడి అప్పటికే చనిపోయి ఉందని తెలిపారు.అప్పు చేసి గత మూడు నెలలు క్రితమే రూ.70వేలకు గేదెను కొన్నట్టు రైతు తెలిపాడు.గేదే ద్వారనే పాలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నానని ఇప్పుడు గేదే మృతి చెందడం తో కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ప్రభుత్వం తనను ఆదుకోవాలని తెలిపారు.

విద్యార్థులలో భాషా సామర్థ్యాలను పెంచాలి

నవతెలంగాణ -చిట్యాల

విద్యార్థుల్లో భాషా సామర్థ్యాలను, గణితంలో చతుర్విధ ప్రక్రియలను పెంచి జీవితంలో వారు ఉపయోగించుకునేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని మండల నోడల్ అధికారి పి. సైదా నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు విద్యార్థులకు చెప్తున్న బోధనను పర్యవేక్షించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. వంట కార్మికులు పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబటి సత్తయ్య, సరిత, కంచరకుట్ల సుధాకర్ రెడ్డి, శారద, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చేస్తేనే రుణాలు ఇస్తామన్న బ్యాంకర్లపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ -వేములపల్లి

ఇన్సూరెన్స్ చేస్తేనే రుణాలు ఇస్తామంటున్న బ్యాంకర్లపై ప్రభుత్వం చర్య తీసుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన శశిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు తమ పాస్ పుస్తకాల ద్వారా పంటరుణాల కోసం బ్యాంకర్లను ఆశ్రయిస్తున్నారాన్నారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని బ్యాంకులు ఎలాంటి షరతులు లేకుండా పెట్టుబడి రుణాలు అందివ్వడంలో బ్యాంకర్లు సుముకుత చూపడం లేదన్నారు. తమకున్న భూమిపై రుణం ఇవ్వాలంటే 25 వేల నుండి 50 వేల వరకు ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు అప్పులు చేయలేక బ్యాంకర్లను ఆశ్రయిస్తే రైతులను ఈ విధంగా ఇబ్బందులు గురిచేయడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎం రాంబాబు, విగ్నేష్, జానకమ్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పోషణ మాసంలో అన్నప్రాసన

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల పరిధిలోని తొండ గ్రామంలోని అంగన్వాడీ ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసంలో భాగంగా అన్నప్రాసన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తుంగతుర్తి సిడిపిఓ శ్రీజ మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు కందుకూరి మంగమ్మ, కైరునిసా,కార్యదర్శి యాకూబ్ రెడ్డి,అంగన్వాడి టీచర్ మంజుల, అశ్విని, హేమలత, ఆయాలు సోమనర్సమ్మ, సుమలత, ఆశ వర్కర్ కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లంబోదరుని శోభా యాత్ర

నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని వరసిద్ధి వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బాలాజీ నగర్ ఆర్టీసీ కాలనీలో 3వ వార్షికోత్సవం సందర్భంగా గణనాధుని విగ్రహంవద్ద లంబోదరుని శోభాయాత్ర బుధవారం ఘనంగా నిర్వహించారు. లడ్డూ వేలంపాటలో మామిండ్ల పల్లి మాధవి ఉపేందర్ రూ.46 వేలకు లడ్డూను, లక్కీ డ్రాలో కళ్లెం అన్విత లడ్డును దక్కించుకున్నారు. నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గులు, స్యూల్ గేమ్, చైర్, చెస్,పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహం దాత పావురాల నరసింహ పద్మ, భూతరాజు రాజేష్, రమేష్,మామిండ్ల పల్లి శివకుమార్, పావురాల ఉదయ్ కుమార్,కంచు కొమ్ముల రామ నర్సయ్యామధు సూధన్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలి

నవతెలంగాణ - చండూరు

బీజేపీ సభ్యత నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం పార్టీ సమావేశంలో మాట్లాడారు రానున్న రోజుల్లో పార్టీ జెండా ఎగరవేయాలి అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ,రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,రాష్ట్ర స్టడీ సర్కిల్ భూతరాజు శ్రీహరి, సీనియర్ నాయకులు తాడకమల్ల శ్రీధర్,ఉమ్మడి వెంకటా చారి,పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శివ,పార్టీ ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, కటకం నరేష్,సామ రఘుమా రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సామ వెంకట్ రెడ్డి,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శిరిసనవాడ నాగరాజు,మహిళా మోర్చ అధ్యక్షురాలు తడకమల్ల అశ్విని,మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కటకం ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీసీ గురుకుల పాఠశాల సందర్శన

నవతెలంగాణ- హాలియా

హాలియా బీసీ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం ఎంఎస్ఎఫ్ , ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. హాస్టల్ లో భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ ప్రిన్సిపాల్ క్రాంతితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి ముదిగొండ వెంకటేశ్వర్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రమావత్ శోభన్ బాబు ,ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ అధికారులు ఏజెన్సీ పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి సప్లై చేసే కూరగాయలు కుల్లిపోయినవి కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పై అధికారులు నిత్యం పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు మేదరి శేఖర్ ,శ్రీనివాస్ , శివ నాయక్ , రమేష్ పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ప్రతి ఒక్కరూ పోషకాహారంపై అవగాహన పెంచుకుని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని సీడీపీఓ ఉదయశ్రీ అన్నారు. బుధవారం మండలంలోని కొంపల్లి గ్రామంలోని రైతు వేదికలో అంగన్వాడీ టీచర్లు పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. విటమిన్స్, ప్రోటీన్లు, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ విలువలు ఏ ఆహార పదార్థాల్లో లభిస్తాయో వివరించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన ఆకట్టుకుంది.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జంగాల లక్ష్మమ్మ ,ఎసిడిపిఓ సువర్ణ ,ఎఎన్ఎం సరిత , సూపర్వైజర్లు యాదమ్మ ,విజయలక్ష్మి ,అంగన్వాడీ టీచర్లు ,ఆశావర్కర్లు ,గర్భిణి బాలింతలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రురల్: మండలంలోని బండమీదగూడెం సెక్టార్ పరిధిలోని కాల్వపల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఆర్.మమత చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌష్టికాహారం, ఆరోగ్యం, శుభ్రతలపై, అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ హేమదేవి అంగన్వాడీ టీచర్లు ఇంద్రపల్లి సైదమ్మ, అహ్మది బేగం, పంచాయతీ కార్యదర్శి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని ఊరుమడ్ల ,నేరడ ,వట్టిమర్తి ,చిన్నకాపర్తి గ్రామాల పరిధిలోగల అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో హెల్త్ సిబ్బంది మాధవి, రిబిక, స్వరాజ్యం, నాగరాణి, విజయ, స్వరాజ్యం, కార్యదర్శులు పరమేష్, వైష్ణవి, ఉపాధ్యాయులు జానకి, సరస్వతి, రఘు, రెహనా, అంగన్వాడీలు లలిత, అలివేలు, సుజాత, జ్యోతి, నాగరాణి, ఇందిర, అరుణ, లింగమ్మ ,విజయలక్ష్మి, హేమలత ,ఆశాలు ,తదితరులు పాల్గొన్నారు.

చండూరు : కిషోర బాలికలు రక్తహీనతను నివారించుకోవడానికి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సీడీపీఓ వెంకటమ్మ , సూపర్వైజర్ యాదమ్మ అన్నారు. బుధవారం గట్టుపల్ మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ లో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కిషోర బాలికలు రక్తహీనతను నివారించుకునే విదంగా ఆకుకూరలు, పండ్లు, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి : మండల పరిధిలోని ఏపి. లింగోటం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసంలోభాగంగా బుధవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు అంజలి, సరిత మాట్లాడుతూ మాట్లాడుతూ 6 నెలలు నిండిన పిల్లలకు పాలు అదనపు ఆహారాన్ని అందించాలన్నారు. ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారాన్ని ఇంట్లోనే తక్కువ ఖర్చుతో తీసుకోవచ్చని వివరించారు . ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు, అంగన్వాడీ టీచర్స్ నూనే యాదమ్మ కే కళ్యాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ

నవతెలంగాణ- మిర్యాలగూడ రురల్

లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చైతన్య జన సేవ సంఘం దివ్యాంగ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని తక్కెళ్ళపాడులోని ప్రాథమికోన్నత పాఠశాలలోని 140 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ ,ఊశానేజ దాత సోమ అండమ్మ, కిరణ్ కుమార్, నరేష్ కుమార్ ల జ్ఞాపకార్థంగా సోమ వెంకయ్య విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీచేశారు. కార్యక్రమంలో సింగు రాంబాబు, అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్, డిస్ట్రిక్ట్ చైర్మన్ బీఎం.నాయుడు, స్కూలు ప్రధానోపాధ్యాయులు నరసింహనాయక్, మండల నోడల్ అధికారి మంగ్యనాయక్, శివరంజని, దోమలపల్లి నాగయ్య, పంచాయతీ కార్యదర్శి శైలజ, సోమయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా గణేష్ శోభాయాత్ర

నవతెలంగాణ-పెన్ పహాడ్

నవరాత్రులు పూజలందుకున్న గణనాథులు జనం నీరాజనాల మధ్య గంగమ్మ ఒడికి చేరుకున్నారు. మండలంలోని మాచారం గ్రామ ఆవాసం అనిరెడ్డిగూడెం గ్రామంలో గత తొమ్మిది రోజులు నిర్విఘ్నంగా పూజలందుకున్న గణనాథుని శోభాయాత్ర మంగళవారం రాత్రి కన్నుల పండుగగా కొనసాగింది. శోభాయాత్ర ప్రారంభానికి ముందు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి రాజేష్ రెడ్డి గణపతి వద్ద పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖశాంతులతో, పాడిపంటలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. అనంతరం గణేష్ శోభాయయాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసిన పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నవరాత్రులు ఎంతో నిష్ఠతో పూజలు నిర్వహించిన యూత్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి, చింతరెడ్డి వాసుదేవరెడ్డిరెడ్డి, కన్నెబోయిన వెంకన్నయాదవ్, చల్ల లింగారెడ్డి, యువజన నాయకులు లొడంగి విజయ్ యాదవ్, లొడంగి వినయ్ యాదవ్, చల్ల నిఖిల్ రెడ్డి, కారింగుల గణేష్ గౌడ్, లింగస్వామి, శ్రవణ్ చారి, కోవాకుల సంతోష్ పాల్గొన్నారు.

మైనార్టీ మహిళకు రూ.16 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ మాడుగులపల్లి

మండలం లోని తోపుచర్ల గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ మహిళ షేక్ జాన్ బీ అనారోగ్యంతో బాధపడుతుండగా కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి సూచన మేరకు తోపుచర్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు యువనేత గడ్డం పురు షోత్తంరెడ్డి షేక్ జాన్ బీని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆ గడ్డంపురుషోత్తంరెడ్డి రూ.10వేలు, సీనియర్ నాయకుడు డా.ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి రూ. 4 వేలు,గ్రామ శాఖ అధ్యక్షుడు గమిని నిరంజన్ రూ. 2 వేలు మొత్తం 16 వేల ఆర్థిక సహాయం అందజేశారు..ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మంగ యాద య్య,ఉపసర్పంచ్ గున్ రెడ్డి మణెమ్మ-శ్రీనివాస్ రెడ్డి,నాయకులు వల్లపుదాసు జనార్దన్,షేక్ మేరాజ్ పాషా,షేక్ ఖాలీల్ పాషా,షేక్ రసూల్,షేక్ జానీ, మంగ నాగరాజు,మంగ జానయ్య,షేక్ ఆరిఫ్,షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

నవతెలంగాణ-చివ్వెంల

సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2024 సంబంధించి మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నేడు నిర్వహించే సమావేశానికి అందరు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ అన్నారు. గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాను ఈనెల 13 న అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నోటీసు బోర్డుపై ఉంచామని అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు తెలపాలని చెప్పామని పేర్కొన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పార్టీల అధ్యక్ష ,కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొనాలని తెలిపారు.

బీజేపీ నాయకుల దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సూర్యాపేట

రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకులు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద బీజేపీ నాయకుల దిష్టి బొమ్మ దహన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడారు. ప్రజాసమస్యల గురించి మాట్లాడకుండా బీజేపీ నాయకులు ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారనే భయంతో బీజేపీ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యండి. అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఐలపురం గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ నక్క వీరస్వామి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. బుధవారం ఆయన కుటుంబ సభ్యులను మండల సింగిల్ విండో చైర్మెన్ మారినేని సుధీర్ రావు పరామర్శించి రూ.10 వేలు, ఒక క్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కుర్ర సైదులు, సీఈఓ శ్రీనివాస్, ఎల్క కృష్ణారెడ్డి, డైరెక్టర్స్ సలీమ్, జి శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రేపు రాజకీయ ప్రతినిధులతో సమావేశం:ఎంపీడీఓ

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశము ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో హాసీం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నూతన ఓటర్ జాబితా వెలువడిందని అందులో మార్పులు చేర్పులకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శుల తో చర్చించుటకు సమావేశాన్ని నిర్వహిస్తున్నామని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఇబ్బందుల్లేకుండా ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపట్టాలని వినతి

నవతెలంగాణ- చిట్యాల

పట్టణంలో జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణ సమయంలో రోడ్డుకు ఇరువైపులా ప్రజలకు వ్యాపారస్తులకు ఇబ్బందులు కలగకుండా రహదారి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ బుధవారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వ్యాపారస్తులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఫ్లైఓవర్ నిర్మాణం పనులు చేపడుతున్న సమయంలో ఎదురవుతున్న సమస్యలపై ఎమ్మెల్యే వీరేశంకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి వెంకన్న, ఇమ్మడి రమేష్, మేడిశెట్టి ఉమాశంకర్, గజ్జల భాస్కర్, బెల్లి సత్తయ్య, జిట్ట చంద్రకాంత్, ఎస్.కె ఇబ్రహీం, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సీఆర్పీ అవార్డు అందుకున్న శంకర్ యాదవ్

నవతెలంగాణ -పెద్దవూర

నల్గొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో లక్ష్మి నరసింహమ్మా ఫంక్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయు, ఉత్తమ ప్రిన్సిపాల్, ఉత్తమ సీఆర్పీఅవార్డులు నాగార్జున సాగర్ ఎంఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.అందులో భాగంగా పెద్దవూర మండలం వెల్మ గూడెం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలసీఆర్పీగా తన విశిష్ట కృషి,అంకితభావం మరియు విద్యార్థులవిద్యకు గణనీయమైన కృషి చేసినందుకు. విద్యార్థులలో శాస్త్రీయ ,గణిత నైపుణ్యాన్ని పెంపొందించడంలో అద్భుతమైన నైపుణ్యంపెంపోందించి నందుకు గాను పల్లె బోయిన శంకర్ యాదవ్ కీలక పాత్ర పోషించారు, వారి ఆసక్తిని మరియు అభ్యాసంపై అభిరుచిని పెంపొందించారు. అలాగే పరివర్తన కార్యక్రమాలు మరియు విద్యార్థులు, అధ్యాపకులు మరియు సమాజంపై ఆయన చూపిన సానుకూల ప్రభావం ఆకట్టుకుంది. ఈ ప్రతిష్టాత్మక అవార్డుఎంఎల్ఏ చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా,మండల ప్రజలు ముఖ్యం గా గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఎంఈఓ తరి రాము, మహిళారాలు చమల సువర్ణ తదితరులు ఉన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ- మిర్యాలగూడ రురల్

నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు తిరందాసు విష్ణు ఆరోపించారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వంట నూనెల తో పాటు పప్పు దినుసుల రేట్లు పెరిగి సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయన్నారు. దళారుల ఆగడాలను అరికట్టి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ధరలు నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పటేల్‌గూడెంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుల వారోత్సవాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం పటేల్‌గూడెం గ్రామంలో బుధవారం తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వీరుల వారోత్సవాలు నిర్వహించారు. సంస్మరణ దినంలో బొమ్మకంటి లక్ష్మీనర్సయ్య గౌడ్, స్వాతంత్ర్య సమరయోధులు,పటేల్‌గూడెం స్మారక స్తూపం వద్ద పూలమాలలేసి లక్ష్మీనర్సయ్యగౌడ్ దంపతులకు (బొమ్మకంటి సత్తెమ్మ)విప్లవ జోహర్లు అర్పించారు. ఆలేరు జనగామ ప్రాంతంలో రజాకారులను ఎదిరించి, అమరులైన ఎసిరెడ్డి నర్సింహారెడ్డి,దుంపల మల్లారెడ్డి, బండ్రు నరసింహులు,ఆరుట్ల రామచంద్రారెడ్డి ఎంటిక రాములు,, ఏసిరెడ్డి భద్రారెడ్డిరెడ్డి, పరెడ్డి చెన్నారెడ్డి,లక్ష్మీనరసింహారెడ్డి,కొల్లూరు సుశీలదేవి తదితర స్వాతంత్ర్యసమరయోధులకు జోహర్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజుగౌడ్,బొమ్మకంటి లక్ష్మీనారాయణగౌడ్,కొండం సుధాకర్‌రెడ్డి, పెల్లుట్ల నరసయ్య, గ్యారా సాయిలు,ఉదయ్‌కుమార్,కాల్వ శ్రీనివాస్‌రెడ్డి,నల్ల మాస తులశయ్యగౌడ్, గ్యారఅశోక్,మాదమ్మ,లక్ష్మి కోయ వీరస్వామి,పిక్క గణేష్, తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులు, బాలింతలు పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలి సీడీపీఓ శ్రీవాణి

నవతెలంగాణ-నూతనకల్

గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలంటే మంచి విటమిన్లు ప్రోటీన్లు ఉన్న పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని సీడీపీఓ శ్రీవాణి, ఎంపీడీవో సునితలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐ.ఎల్.ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పోషక అభయాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహార పదార్థాలైన గుడ్లు పాలు పప్పు ఒంటి ఆహార పదార్థాలను విధిగా తీసుకోవాలని సూచించారు విటమిన్స్ మినరల్స్ ఐరన్ ఉన్న పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని గుర్తు చేశారు గర్భిణీలు పౌష్టికమైన హారాన్ని తీసుకోవడం ద్వారా కడుపులో ఉండే శిశువు కూడా సమగ్ర అభివృద్ధి చెందుతారని సూచించారు అంగన్వాడి కేంద్ర కార్యకర్తలు సూచించిన ఆరపదార్థాలను తీసుకొని చిన్నారుల ఎదుగుదలకు కృషి చేయాలని అన్నారు అనంతరం అంగన్వాడీ టీచర్లచే ప్రదర్శించబడిన పోషక విలువల పదార్థాలను తిలకించారు,, అనంతరం గర్భిణీలకు శ్రీమంతం చేశారు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు పదార్థాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మధులత , మండల వైద్య అధికారిని అశ్రితా రెడ్డి సూపర్వైజర్ తారమ్మ వైద్య సిబ్బంది అంగన్వాడి టీచర్లు చిన్నారులు బాలెంతలు తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రుగొండ అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో ఎంతో చరిత్ర కలిగిన ఉండ్రుగొండ అభివృద్ధికి అందరి తోడ్పాటుతో ప్రణాళికలు సిద్ధం చేద్దామని కలెక్టర్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా చేయవలసిన కార్యక్రమాలపై ముందస్తు సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఉండ్రుగొండ అభివృద్ధి కమిటీ, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 27వ తారీఖున నిర్వహించే పర్యాటక దినోత్సవం ఈసారి ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద నిర్వహించుటకు అక్కడ చేయవలసిన ఏర్పాట్లపై కలెక్టర్ కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఉండ్రుగొండ ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ. రామయ్య మాట్లాడుతూ ఉండ్రుగొండ చారిత్రాత్మక ఆనవాళ్లు కలిగిన కొండలు,ప్రాచీన దేవాలయాల అభివృద్ధి చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ని డాక్టర్ కోరారు. ఈ సందర్భంగా ఉండ్రుగొండ యొక్క చరిత్రను డాక్టర్ కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉండ్రుగొండ చరిత్రను విన్న తర్వాత దీని చరిత్రను పుట్టుపూర్వత్రాలను పర్యటనలకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేద్దామని, ముందుగా కొండ పైన ఉన్న పలు చారిత్రాత్మక ప్రదేశాలతో పాటు, ఆలయ పరిసర ప్రాంతాలలో అభివృద్ధికి తగు చర్యలు చేపట్టి ఈ ప్రాంతాన్ని ఆహ్లాద ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేద్దామని కలెక్టర్ తెలిపారు దీనిలో భాగంగా సెప్టెంబర్ 27 వ తారీఖున ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపు కొనుటకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ గిరి దుర్గ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ రామయ్య, సెక్రటరీ మహేశ్వరం రవిచంద్ర, సూర్యాపేట జిల్లా మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి రామ్మూర్తి, మాజీ డీలర్ శ్రీరాములు, న్యాయమూర్తి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ ఇన్చార్జి పి కృష్ణమోహన్, దేవాలయ కమిటీ చైర్మన్ సకిలం కృష్ణ కుమార్.

కాపు కార్పొరేషన్‌కు మూడు వేల కోట్ల నిధులు కేటాయించాలి

- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-కోదాడ టౌన్

రాష్ట్ర ప్రభుత్వం కులగలను న్యాయబద్ధంగా చేయాలని, కాపు కార్పొరేషన్‌కు మూడు వేల కోట్ల నిధులు కేటాయించాలి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి కోల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య ఆదేశాల మేరకు మున్నూరు కాపు సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగనన చేపడుతున్న సందర్భంగా సర్వేను న్యాయబద్ధంగా చేసి అన్ని కులాల సంబంధించిన వివరాలను సమగ్రంగా చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులకు ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. రాష్ట్రంలో మున్నూరు కాపులు సుమారు 60 లక్షల మంది 20శాతం పైన ఉన్నారని అన్నారు. మున్నూరు కాపుల సంఖ్య బలాన్ని నిర్ధారించేందుకు గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గ, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సమగ్ర సర్వే చేస్తున్నట్లు తెలిపారు. మున్నూరు కాపుల సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వానికి ఒక నివేదికను అందించనున్నట్లు తెలిపారు. జనాభా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గంలో స్థానం కల్పించాలని నామినేట్ పదవుల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. మున్నూరు కాపు కార్పొరేషన్ కి చైర్మన్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కాపు కార్పొరేషన్ కి మూడు వేల కోట్ల నిధులు కేటాయించాలన్నారు. జిల్లా కేంద్రాల్లో మున్నూరు కాపుల భవనాలు నిర్మించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మున్నూరు కాపులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో మున్నూరు కాపులు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సన్నీరు మురళి, నియోజకవర్గ కోఆర్డినేటర్ బండ్ల కోటయ్య, మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నూనె సులోచన, పట్టణ ఉపాధ్యక్షులు కంబాల ప్రసాద్, పొనుగోటి సైదులు, గురవా రావు పాల్గొన్నారు.



మహాలక్ష్మి పథకం లబ్దిదారులకు శాంక్షన్ కాపీలు అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడు చర్ల మున్సిపాల్టీ పరిధిలో బుధవారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకం క్రింద లబ్ది పొందిన అర్హులకు శాంక్షన్ కాపీలను చైర్మన్ శ్రీ బచ్చలకూరి ప్రకాష్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ శ్రీమతి అలక సరిత,కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , వార్డు కౌన్సిలర్లు కొణతం వెంకట్ రెడ్డి ,రణపంగ నాగయ్య,షేక్. బాష, తాళ్ళూరి సాయిరాం,కొదమగుండ్ల సరిత, బాణోతు లలితవేమూరి నాగవేణి ,కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, ఆర్ పి లు, ప్రజలు మరియు ప్రజా ప్రతినిదులు, పాల్గొన్నారు.



విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ రమాదేవి
- కిట్స్ కళాశాలలో స్వచ్ఛత ఈ సేవ

నవతెలంగాణ-కోదాడటౌన్

విద్యార్థులు విద్యార్థి దశ నుండే పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉండాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. బుధవారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించిన స్వచ్ఛత- ఈ- సేవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . విద్యార్థినులు వారానికి రెండు గంటలు స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం పని చేయాలన్నారు. నేను, నా కుటుంబం, నా ప్రాంతం, నా గ్రామం మరియు నా పని ప్రదేశంతో పరిశుభ్రత కోసం పాటు పడాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత తో అనేక వ్యాధుల నుండి కాపాడుకోవచన్నారు. విద్యార్థినులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. గాంధీ, కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కృష్ణా రావు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, ఐజాజ్, స్రవంతి, అధ్యాపకులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది యాదగిరి,భవాని, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.